ఇందిరమ్మ ఇండ్లతో వెలుగుమట్ల పేదల సొంతింటి కల సాకారం

3లో...



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూ

వార

బుధవారం 24, జూన్ 2026 16 పేజీలు

# జిల్లాలో రేపటి నుండి సర్

ప్రభాతవార్త ప్రతినిధి ,ఖమ్మం :

జిల్లాలో రేపటినుండి వచ్చేనెల 24వ తేదీ వరకు సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పై పలు రాజకీయ పార్టీల నాయకులతో పాటు సామాన్య ఓటర్లలోను ఉత్కంఠ నెలకొంది. ఓటర్ల జాబితా నుండి ఓటర్లు తొలగిపోకుండా రాజకీయ నాయకులు అప్రమత్తమవుతున్నారు.

- జిల్లాలో రేపటి నుండి సర్ ప్రక్రియ ప్రారంభం.....
- ఈనెల 25 నుండి జూలై 24 వరకు ఇంటింటికి బిఎల్ఓ లు...
- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై ప్రతి ఒక్కరి ఆసక్తి.....
- నిరక్ష్యంగా ఉంటే ఓటు గల్లంతు....
- జిల్లాలో పూర్తి కాని మ్యాపింగ్ ప్రక్రియ.....
- సర్ పై రాజకీయ నాయకులు ఆందోళన.....
- జిల్లాలో మొత్తం ఓటర్లు 12 లక్షల 43 వేల పైనే...

2లో..




# పేదలకు అండగా బీఆర్ఎస్

2లో..

- వెలుగుమట్ల స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధమవుతాం....
- రక్షించాల్సిన రేవంత్ భక్షిస్తున్నాడు....
- బీఆర్ ఎస్ సీనియర్ నేత ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు....
- తాను పట్టాలిస్తే కాంగ్రెస్ నాయకులు కూలుస్తున్నారు...
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్...

ప్రభాతవార్త ప్రతినిధి ,ఖమ్మం ::





# ఖమ్మంలో రియల్ కంత్రీల ఆగడాలు

2లో..

- ఖమ్మంలో "రియల్ "కంత్రీల ఆగడాలు.
- అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు.
- విచారణకు వెళ్లిన అధికారులు, సిబ్బంది పైన బూతు పురాణాలు, దాడులకు యత్నం.
- మాజీ సైనికుడి పై మరోసారి దాడికి పాల్పడిన రియల్టర్, కుటుంబ సభ్యులు.
- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు.
- అక్రమ నిర్మాణం పై కార్పోరేషన్ కమిషనర్ దృష్టి సారించరూ.

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



# భద్రాద్రి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు ఊపిరి

3లో...

- కొత్త స్థలంపై కేంద్రానికి ప్రతిపాదనలు
- పది రోజుల్లో ఫీజిబిలిటీ నివేదిక ఇవ్వాలని కేంద్ర మంత్రి ఆదేశం
- రాంమోహన్ నాయుడిని కలిసిన మంత్రులు తుమ్మల, ఉత్తమ్



# జిల్లాలో రేపటి నుండి సర్ ప్రక్రియ ప్రారంభం.....

ప్రభాతవార్త ప్రతినిధి ,ఖమ్మం :

జిల్లాలో రేపటినుండి వచ్చేనెల 24వ తేదీ వరకు సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పై పలు రాజకీయ పార్టీల నాయకులతో పాటు సామాన్య ఓటర్లలోను ఉత్కంఠ నెలకొంది. ఓటర్ల జాబితా నుండి ఓటర్లు తొలగిపోకుండా రాజకీయ నాయకులు అప్రమత్తమవుతున్నారు. మరోవైపు ఈ ప్రక్రియపై ప్రజల్లో పూర్తిస్థాయిన అవగాహన లేకపోవడం వలన ఆందోళన కలిగిస్తుంది. భారత రాజ్యాంగం భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమానికి సంబంధించి క్షేత్రస్థాయిలో ప్రచారం పెద్దగా లేకపోవడంతో అనేకమంది ఓటర్లు భయాందోళనకు గురవుతున్నారు. 2002 ప్రాతిపదికన ఓటర్ జాబితాలను ఆధారంగా తీసుకొని సమగ్ర సవరణ చేపట్టనున్నారు....ప్రతి పౌరునికి అతిముఖ్యమైన ఓటు హక్కుని కాపాడుకోవాల్సిన పరి స్థితులు ఎదురవుతున్నాయి. ఓటరు కాస్త నిరక్ష ్యం చేస్తే.. ఓటు గల్లంతయ్యే ప్రమాదం ఉందని ఖిసర్ఖి హెచ్చరిస్తోంది. ఇప్పటివరకు ఎన్నిసార్లు ఎన్నికల్లో పాల్గొన్నా.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సందర్భంగా విధిగా ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేయాలి. సకాలంలో ఆ ఫారాలు ఇచ్చిన వారి ఓట్లు మాత్రమే భద్రంగా ఉంటాయి. లేదంటే ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉం దని తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పన పేరుతో ఎన్నికల సం ఘం రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. ఇం దులో ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ (సర్) మ్యాపింగ్ ప్రక్రియ కీలకంగా మారింది.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్రసవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో పాటు సామాన్య ఓటర్లలోనూ ఉత్కంఠ నెలకొంది. ఒక వైపు రాజకీయ పార్టీలు తమ ఓటర్లు జాబితా నుం చి తొలగిపోకుండా అప్రమత్తమవుతుండగా, మరో వైపు ఈ ప్రక్రియపై ప్రజల్లో సరైన అవగాహన లేక పోవడం ఆందోళన కలిగిస్తోంది. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమానికి సంబంధించి క్షేత్రస్థాయిలో ప్రచారం పరిమితంగానే ఉండటం తో, అనేక మంది ఓటర్లు నిరక్ష ్యం చేస్తే ఓటరు జాబితాలో పేర్లు కోల్పోయే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.2002 ప్రాతిపదిక ఓటరు జాబితాలను ఆధారంగా తీసుకుని సమగ్ర సవరణ చేపట్టనున్నారు. ఓటరు జాబితా రూపకల్పన, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ కోసం ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యచరణ రూపొందించింది జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి నింపి వివరాలను తిరిగి సేకరిస్తారు.ఈనెల 25 నుండి జూలై 24 వరకు బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం దీనికి సంబంధించిన షెడ్యూల్ను సిద్ధం చేసింది ప్రతి ఓటరుకు ఎన్నిమరేషన్ ఫారం రెండును రెండు పేపర్లలో అందజేస్తారు ఫారం ఎలా నింపాలో బిఎల్ఓ లు వివరించి నింపిన సారాన్ని తిరిగి స్వీకరిస్తారు రెండు పేపర్లలో ఒకదాన్ని బిఎల్ఓ తీసుకొని మరో దాన్ని రసీదుగా ఓటరుకు అందజేస్తారు. బిఎల్ఓ వెళ్లిన సమయంలో ఇంటికి తాళం వేసి ఉంటే సారాన్ని అక్కడే ఉంచుతారు .అనంతరం మూడుసార్లు వరకు తిరిగి సందర్శించి నింపిన ఫారాన్ని స్వీకరిస్తారు .అవసరమైతే సారాన్ని ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకొని నింపి అప్లోడ్ చేయడంతో పాటు బిఎల్ఓ కు కూడా అందజేయవచ్చు.

ఓటర్ల తొలగింపుపైనా చర్చ...

సర్ ప్రక్రియలో భాగంగా చనిపోయిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉన్న వారు, అడ్రస్ మారిన వారు లేదా గుర్తిం చలేని ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించనున్నారు. అయితే ఈ ప్రక్రియలో పొర పాట్లు జరిగితే అర్హులైన బ్రతికి ఉన్న ఓటర్ల పేర్లు కూడా తొలగిపోయే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత జాబితాలో కనీసం 10 శాతం వరకు ఓట్లపై ప్రభావం పడే అవకాశం ఉందని కొందరు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 12,43,000 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అందువల్ల ప్రతి ఓటరు తమ వివరాలు సక్రమంగా నమోదు అయ్యాయో లేదో నిర్ధారించుకోవాలని ఎన్ని కల అధికారులు సూచిస్తున్నారు.

ఫారం2 నింపడం సవాలే

సర్ కార్యక్రమంలో ప్రతి ఓటరు తప్పని సరిగా ఎన్యూమరేషన్ ఫారం2ను పూరించి సమర్పించాల్సి ఉంటుంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులు, కూలీ పనులకు వెళ్లే కార్మికులు, వృద్ధులకు ఈ ప్రక్రియ కొంత ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. సమయా నికి ఫారం అందకపోవడం, సరైన సమా చారం నింపకపోవడం లేదా బీఎల్వోను సం ప్రదించకపోవడం వల్ల అర్హులైన ఓటర్ల పేర్లు కూడా జాబితా నుంచి తప్పిపోయే ప్రమాదం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మ్యాపింగ్ పూర్తికాకపోతే ఇబ్బందులు....

ప్రతి ఓటర్ వివరాలు మ్యాపింగ్ కావాల్సి ఉంటుంది. మ్యాపింగ్ పూర్తికాని వారు సంబంధిత బిఎల్ఓ ను సంప్రదించి తమ వివరాలను నమోదు చేయించుకోవాలి. అనంతరం బి ఎల్ వో ఇచ్చే పారాన్ని పూర్తిగా నింపి తిరిగి సమర్పించాలి. ప్రస్తుతం జిల్లాలో 12,43,000 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ఇప్పటివరకు దాదాపు 70 నుండి 76!! వరకే మ్యాపింగ్ పూర్తయింది .ఇంకా మ్యాపింగ్ కావలసినవారు చాలామంది ఉన్నారు. దాని కొరకు ప్రత్యేక నిర్వహించే అవకాశం ఉన్నది.

# ఖమ్మంలో "రియల్ "కంత్రీల ఆగడాలు.

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

ఖమ్మం జిల్లా కేంద్రంలో కొందరు రియల్టర్ ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్నారు. ఖమ్మం బుర్హాన్ పురం కు చెందిన మాజీ సైనికుడికి చెందిన 437 గజాల స్థలాన్ని ఎటువంటి నగదు చెల్లించకుండా మాయమాటలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితులు ఆరోపిస్తూ న్యాయం కోసం పోలీసులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. కార్పొరేషన్ పరిధిలో నిబంధన ప్రకారం భవన నిర్మాణాలు సాగించాల్సిన సదరు రియల్టర్లు కొందరు నిబంధనలు తుంగలో తొక్కి వారు ఇష్టానుసారంగా ఫ్లోర్ల మీద ఫ్లోర్లు పెంచుకుంటూ పోతున్నారు. దీనిపై దృష్టి సారించాల్సిన కార్పొరేషన్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇది ఇలా ఉండగా.. తమ స్థలంలో రియల్టర్ అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని మాజీ సైనిక ఉద్యోగి పెగళ్లపాటి సత్యనారాయణ అధికారులకు ఫిర్యాదు చేశారు ఈ క్రమంలో మంగళవారం బుర్హాన్ పురం లోని అక్రమ భవన నిర్మాణం ప్రాంతానికి రెవెన్యూ, ఎస్ బి సిబ్బంది చేరుకుని విచారణ చేపట్టారు దీంతో విషయం తెలుసుకునేందుకు అక్కడికి వెళ్లిన స్థల యజమాని సత్యనారాయణ పై రియల్టర్, అతని కుటుంబ సభ్యులు ఒక్కసారిగా మాజీ సైనికుడు పై కర్రలు రాడ్డుతో దాడికి పాల్పడ్డారని బాధితుడు ఆరోపిస్తున్నాడు. అదేవిధంగా విచారణకు వచ్చిన అధికారులు సిబ్బందిపై సదరు రియల్టర్ బూతు పురాణం సాగిస్తూ మా జోలికి వస్తే మీ ఉద్యోగాలు ఊడిపోతాయి నా వెనుక ప్రజాప్రతినిధులు ఉన్నత స్థాయి అధికారులు ఉన్నారంటూ తీవ్రస్థాయిలో బెదిరింపులకు దిగడం గమనార్హం. తాను స్థలం కొనుగోలు చేశానని చెబుతున్న రియల్టర్ స్థల యజమానికి ఏ విధంగా నగదు చెల్లించారో సదరు ట్రాన్సాక్షన్ చూపించకపోవడం కోసమెరుపు.

**భవన నిర్మాణానికి అనుమతులు ఒకలా నిర్మాణం మరోలా.**

ఖమ్మం నగరంలోని బుర్హాన్ పురం ప్రాంతంలో భవన నిర్మాణానికి సదరు రియల్టర్ అనుమతులు ఒకేలా పొంది నిర్మాణం మరోలా సాగించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జి ప్లస్ ఫోర్ పర్మిషన్ కు అప్లై చేసిన సదర్ జి ప్లస్ ఫైవ్ నిర్మాణంతోపాటు ఆరవ అంతస్తులో పెంట్ హౌస్ కూడా నిర్మించి విక్రయాలు జరిపారని ఫిర్యాదులు అందుతున్నాయి. డాక్యుమెంట్ నెంబర్ 12996/22 ప్రకారం మున్సిపాలిటీ మార్ట్ గేజ్ చేసి 1600 ఎస్ ఎఫ్ టి నిర్మాణ హనుమంతులతో 2600 ఎస్ ఎఫ్ టి లో అక్రమ నిర్మాణాలు జరిపారని తెలుస్తోంది. !!

**మున్సిపల్ కమిషనర్ సారరూ దృష్టి సారించరూ**

కార్పొరేషన్ పరిధిలో అక్రమ భవన నిర్మాణాలపై దృష్టి సారించాల్సిన మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఓ మాజీ సైనిక ఉద్యోగి నుంచి స్థలం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని కేవలం జి ప్లస్ ఫోర్ కు పర్మిషన్ పొందిన అదనంగా రెండు అంతస్తులు అక్రమ నిర్మాణాలు జరిపి విక్రయాలు సాగించిన సదరు వ్యక్తులపై కార్పొరేషన్ కమిషనర్ దృష్టి సారిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పెళ్లిలకు శుభ ముహూర్తాలు..

# మోగుతున్న పెళ్లి బాజాలు.

### నూతన వధూవరులకు సంతోషం.

### తల్లిదండ్రులకు ఖర్చుల మోత.గృహప్రవేశం..

### కొత్త వ్యాపారాలు..అత్యంత శ్రేష్టమైనది.

ఏన్కూరు,జూన్ 23, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరి జీవితంలో పెళ్లి చాలా ముఖ్యమైనది.వివాహ బంధంతో ఒకటై ఇద్దరు వ్యక్తులు జంటగా జీవనం సాగి స్తారు.పెళ్లితో రెండు కుటుంబాల మధ్య బంధం ఏర్పడుతుంది.జీవిత పయనంలో రెండు కుటుంబాలు కలిసి ఆనం దంగా గడుపుతుంటారు.పెళ్లంటే ఇద్దరు వ్యక్తులు..రెండు కుటుంబాలకు సంబంధించి ముఖ్యమైన అంశం.కాబట్టి హిందు మతంలో చాలా ప్రాధాన్యత ఇస్తారు.అందుకే పెళ్లి చేయాలంటే..పెద్దలు మంచి రోజులు ఎప్పుడుఉన్నాయో అని వేచి చూస్తారు.పెళ్లి చేసే ముందు ఎన్నో జాగ్రత్త తీసుకుంటూ..వేద పండితులను కలిసి మంచి ముహూర్తాలు తీసుకుంటారు.జూన్ జేష్ఠ మాసంలో నిలిచిపోయిన శుభకార్యాలకు బ్రేక్ పడింది.జులై 12 వరకు వరుసగా అత్యం త బలమైన ముహూర్తాలు ఉన్నాయని ప్రముఖ వేద పండితులు స్పష్టం చేస్తున్నారు.విరామం తర్వాత వస్తున్న ముహూర్తాలు కావడంతో ప్రతి రోజు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.వేద పండితుల పంచాంగ గణనం ప్రకా రం..జూన్ 22 వ తేదీనుండి 28వ తేదీ వరకు వరుసగా కళ్యాణ ఘడియలు ఉన్నాయి.అలాగే జూలై..1,6,9,10, 11, తేదీలలో వివాహాలు నిశ్చయించుకోవడానికి లగ్న పత్రికలు రాసుకోవడానికి అత్యంత అనుకూలమైన రోజులు గా పండితులు నిర్ణయించారు. గృహప్రవేశాలు.. శంకుస్థాపనకు మంచి సమయం..నూతన గృహప్రవేశాలు..కొత్తవ్యా పారాలు..నూతన కట్టడాలకు..శంకుస్థాపన నిర్వహించడానికి అత్యంత శ్రేష్టమైనదిగా భావిస్తారు.జూలై 15వ తేదీ నుంచి ఆషాడ మాసం..గురు మూఢలు మొదలై ఆగస్టు 15 తేదీ వరకు బ్రేక్ పడనుంది.తిరిగి శ్రావణమాసం వస్తే గా నీ.. మళ్లీ శుభకార్యాలు జరగవు.సమయం తక్కువగా ఉండడంతో అందరూ ఒకేసారి ప్రయత్నం చేయడంతో..మా ర్కెట్లో విపరీతమైన పోటీ ఏర్పడింది.పురోహితులు..ఫంక్షన్ హాల్ యజమానులు. డెకరేటర్లు..డప్పులు..బ్యాండ్ మే ళం..పెళ్లి చేసే పెద్దలకు ఒకే పెద్ద బడ్జెట్ సవాల్ ఎదురవుతుంది.అలాగే పెట్రోల్..డీజిల్ ధరలు పెరగడంతో రవాణా ఖర్చులు..వాహనాల కిరాయిలు భారీగా పెరిగాయి.గ్యాస్ ధరలు సాకుగా చూపిస్తూ..క్యాటరింగ్ నిర్వాహకులు ప్లే ట్ ధరలను పెంచేశారు.అత్యంత కీలకమైన పేద కుటుంబాలకు బంగారము..వెండి కొనుగోలు భారంగా మారింది. సంప్రదాయ ప్రకారం మంగళ సూత్రాలు.. గొలుసు.. కమ్మలు..గాజులు..కనీస అవసరాల కోసమే కొనాల్సి వస్తుంది. మండపం అద్దె..డెకరేషన్..విందు భోజనాలు అదనంగా ఖర్చవుతుంది.ఒక్క పెళ్లి చేయాలంటే 10 లక్షల రూపాయ లకు పైగా ఖర్చు అవుతుంది.ఏది ఏమైనా పెళ్లి అంటే..నూరేళ్ల పంట.ఇది జరిగి తీరాలి ప్రతి ఇంట.



# పేదలకు అండగా బీఆర్ఎస్

### వెలుగుమట్ల స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధమవుతాం....

### రక్షించాల్సిన రేవంత్ బక్షిస్తున్నాడు....

### బీఆర్ ఎస్ సీనియర్ నేత ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు....

ప్రభాతవార్త ప్రతినిధి ,ఖమ్మం ::

రాష్ట్రంలో పేద ప్రజల ఇండ్లను కూల్చడమే లక్ష ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ,రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు వ్యవహరిస్తున్నారని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. మంగళవారం ఖమ్మం లోని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఇంటి వద్ద రఘునాథపాలెం మండలం సర్వేనెంబర్ 218 లో గల ఇండ్ల పట్టాల బాధితులు హరీష్ రావుని, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమారులను కలిసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. గత ప్రభుత్వం తమకి ఇండ్ల పట్టాలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ రహదారి పేరిట తమ స్థలాలను, తమ ఇండ్లను కూలగొట్టడం జరుగుతుందని ,దాంతో తాము రోడ్డున పడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు ఖమ్మం జిల్లా కలెక్టరు కు బాధితుల సమక్షం నుండి ఫోన్ చేసి పేదల పేదలకు అన్యాయం జరిగితే సహించమని,వారి తరఫున ఎంతటి పోరాటానికైనా సిద్ధమవుతామని తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాదులో హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కులుస్తుందని ఖమ్మం లాంటి చోట పేదల ఇండ్లు కూల్చడం లక్ష ్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఇప్పటికే వెలుగుమట్లలో వందలాది మంది పేదలు ఇండ్లను కూల్చిన ప్రభుత్వం వారికి న్యాయం చేయలేదని ఆరోపించారు. వెలుగుమట్ల పోరాట స్ఫూర్తితో రఘునాథపాలెం పేదల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఖమ్మం జర్నలిస్టుల కొరకు ప్రత్యేక జీవో జారీ చేసి భూమి కేటాయిస్తే ఇంతవరకు ఆ భూమిని జర్నలిస్టులకు ఇవ్వకుండా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారికి అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీలో హైదరాబాద్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెబుతున్న రేవంత్ రెడ్డి ఖమ్మం జర్నలిస్టులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పేదలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం లేదని విమర్శించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్న సమయంలో రఘునాథపాలెం మండలంలోని 218 సర్వే నెంబర్లు 610 మందికి పైగా ఇళ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందని ఆ తర్వాత అనేకమందికి ఇండ్లు మంజూరు చేశామని రోడ్లు వేయించామని ,విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా కూడా చేయడం వలన అనేకమంది పేదలు ఇండ్లు నిర్మించుకున్నారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారి స్థలాల నుండి జాతీయ రహదారి నిర్మాణం జరుగుతున్న దనే నెపంతో వారిని వారికి చెందిన ఇండ్లను కూలగొట్టడం అన్యాయం అన్నారు. పేదల పక్షాన వబిఆర్ఎస్ నిలుస్తుందని వారికి న్యాయం జరిగే వరకూ వెనుతిరిగేది లేదని పువ్వాడ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర , బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ,ఎమ్మెల్సీ తాత మధు ,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ బి ఆర్ ఎస్ నగర నాయకులు శీలంశెట్టి వీరభద్రం, పగడాల నాగరాజు, బిచ్చాల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కబంధ హస్తాల నుండి సింగరేణిని కాపాడుకుందాం...

- ఒకప్పుడు సిరులో గాని ఇప్పుడు స్కాంల గని
- సంఘాలకు, రాజకీయాలకు అతీతంగా చర్చించాలి
- తెలంగాణకి తలమానికం సింగరేణి
- కాంగ్రెస్ లో అంతా స్కామ్లే
- తన సొంత వారి కోసమే కొత్త నిబంధనలు
- ఇప్పటికైనా నిలదీద్దాం..
- సింగరేణి పరిరక్షణ సదస్సులో మాజీమంత్రి హరీష్ రావు





**కొత్తగూడెం, జూన్ 23 ప్రభాతవార్త :**

దక్షిణ భారతదేశంలో ఏకైక బొగ్గు ఉత్పాదన సంస్థగా 137 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సిరులవేణి సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉంది అని మాజీ మంత్రి టిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. సింగరేణి పరిరక్షణ సదస్సు పేరుతో మంగళవారం రాత్రి కొత్తగూడెం క్లబ్లో ఏర్పాటుచేసిన సింగరేణి కార్మికుల సమ్మేళనంలో మాజీ మంత్రి డిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వివరించారు సింగరేణి సంస్థ రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో చీకటిమయం అయిందని అవినీతి అయిందని అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా సింగరేణిలో ఇంత రాజకీయ జోక్యం లేదని జిఎంలు అధికారులు సచివాలయం చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు కేసీఆర్ హయాంలో సింగరిని అభివృద్ధి చెందిందని 16,000 మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని స్పష్టం చేశారు కార్మికులకు బోనస్ పెంచింది కేసీఆర్ ప్రభుత్వమే అని అనేక కార్యక్రమాలు చేసింది కూడా తమ ప్రభుత్వమే అని అన్నారు సింగరేణి పరిరక్షణ కోసం మేం ప్రయత్నాలు చేస్తున్నామని కార్మిక లోకం మాకు మద్దతు తెలపాలని అన్నారు బొగ్గు ఉంది అని ప్రచారం చేస్తున్నారే తప్ప ఉంటే ఎందుకు అక్కడికి పోనీయడం లేదని అధికారులను ప్రశ్నించారు టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తప్పులు బయటపెడతామని సింగరేణి సొమ్ము రికవరీ చేస్తామన్నారు ఒకప్పుడు సిరులగని సింగరేణి అని నేడు కుంభకోణాల ఘనిగా మారిందని అది కాంగ్రెస్ వల్లే జరిగినది అని అన్నారు. అందరూ కలిసి సింగరిని కాపాడుకుందాం అని ఇది మన బాధ్యత అని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అన్ని స్కామ్ లే అని సైట్ విద్యుత్ సర్టిఫికేట్ నిబంధనతో ప్లస్ పది నుండి ప్లస్ 15 కు ఓబి టెండర్ అప్పగింత నీ నిబంధన అమలు తర్వాత మొట్టమొదటి లబ్ధిదారుడు సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డి అన్నారు. షోద కన్స్రక్షన్స్ రేవంత్ రెడ్డి బామ్మర్ది ది కాదా టెండర్ వచ్చింది నిజం కాదా.? బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆయనకు వెంకటేష్ అని ఓబి పొందిన మాట వాస్తవం కాదా టిఆర్ఎస్ హయాంలో సైట్ విద్యుత్ సర్టిఫికెట్ నిబంధన లేదని కాంగ్రెస్ హయాంలోకి రాగానే ఈ నిబంధన ఎందుకు వచ్చిందని 9 కాంట్రాక్టులు అప్పగించడం జరిగిందని తాను ఆర్టిఐ ద్వారా సేకరించిన సమాచారం చెబుతోందని అన్నారు కొన్ని నెలలుగా సింగరేణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అధ్యయనం చేశానని కొంతమంది జిఎంలు బొగ్గు నిల్వాలు ఉన్నాయని చెప్తున్నారు తప్ప ఎందుకు చూపించడం లేదని అన్నారు సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరుతో నచ్చిన వాళ్లకు అనుయాయులకు టెండర్లు ఇచ్చారని ఇందులో మాస్టర్ రేవంత్ బామ్మర్ది సృజన్ రెడ్డి మేలులు పొందాడని ఈ సర్టిఫికెట్ విధానం ప్రవేశపెట్టాక కోట్ల సింగరేణి ధనాన్ని కొల్లగొట్టారని అన్నారు ఇదే సర్టిఫికెట్ నిబంధనతో నైని బ్లాక్ టెండర్ కట్టబెట్టారని సైట్ విజిట్ తప్పని టెండర్ రద్దు చేశారు కానీ రేవంత్ బామ్మర్ది మిగతా తొమ్మిది టెండర్లు ఎందుకు రద్దు చేయలేదని డిప్యూటీ సీఎం ని ప్రశ్నించారు. మీ కమిషన్ల కోసం కాంట్రాక్టుల కోసం సింగరేణి సంస్థను ముంచుతామంటే టిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, పోరాడుతది, కార్మికుల పక్షాన నిలబడుతుందని అన్నారు. శ్రీరాంపూర్ ఓసి 2 లో 600 కోట్ల స్కామ్ చేశారు. కమిషన్ల కోసం ఏడుసార్లు టెండర్ ఓపెన్ చేయడం ఆపేశారని, బిఆర్ఎస్ ప్రశ్నిస్తే దాన్ని ఓపెన్ చేశారు మైనస్ 10 కు వెళ్ళింది టెండర్. సింగరేణి సొమ్ము ఆదాయం అయిందన్నారు.

## - సోలార్ పవర్ పేరిట కుంభకోణాలకు తెరతీశారు...

సింగరేణి సోలార్ పవర్ ఉత్పత్తి చేస్తే, కొనుగోలు చేయబోమని ఎన్పిడిసిఎల్ స్పష్టంగా తేల్చి చెప్పిందని, అయినా వినకుండా 67, 107 మెగావాట్ల సోలార్ ప్లాంట్లకు ముందుకు వెళ్ళారని, ఈ సోలార్ పవర్ కాస్ట్ బహిరంగ మార్కెట్ లో అత్యధికం దీన్ని ఎవరు కొనరని చెప్పారు. 540 కోట్ల 107 మెగావాట్ల ప్లాంట్, 480 కోట్ల 67 మెగావాట్ల ప్లాంట్ నిర్వీర్యం అయ్యాయని, ఈ రెండు ప్రాజెక్టులకు అదనంగా 500 కోట్ల చెల్లింపులు జరిగాయని, మొత్తంగా ఈ రెండు ప్లాంట్ల వల్ల సింగరేణి సంస్థకు చెందిన 1000 కోట్లు వృథా చేసారని తెలిపారు. జైపూర్ ప్లాంట్ డిపిఆర్ కు తెలంగాణ ప్రభుత్వం అప్రూవల్ లేదుని, పిపిఎ లేదన్నారు. పిపిఎ లేనందున లోన్స్ రావడం లేదని, లోన్స్ రాక ప్రాజెక్టు ఆగిపోయిందని తెలిపారు. అస్సాం కారణంగా సింగరేణిపై పడటానికి రూ.750 కోట్లు, రోజుకు రెండున్నర కోట్లు నష్టం అని,ఇందులో గొప్ప విషయం ఏమిటంటే.. ఈ పనులు పర్యవేక్షించేందుకు ఒక అంద అధికారిని జైపూర్లో నియమించారని, ఎన్టీపీసీ అతి తక్కువ ధరకు ఇచ్చి విద్యుత్తు ఉండగా ఎక్కడో జైపూర్లో పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఎందుకు? అని ప్రశ్నించారు. రాజస్థాన్ ప్రభుత్వంతో 76:24 నిష్పత్తిలో పిపిఎ చేసుకున్న సింగరేణి, తనకు 24 వాటా చేసుకున్నందుకు రాజస్థాన్ ప్రభుత్వం పాకిస్థాన్ బోర్డర్ జిల్లాల్లో 1400 ఎండబ్ల్యూ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు భూమి కేటాయింపు, ఆలు లేదు చూలు లేదు అన్నట్టు రాజస్థాన్లో జైపూర్లో ఒక కార్పొరేట్ ఆఫీసు ఏర్పాటు చేసి, అందులో సిబ్బందిని నియమించి నిధులు వృథా చెస్తున్నారని అన్నారు.

## - దిగజారిన ర్యాంక్స్..

బొగ్గు సరఫరాలో జరగక క్రమంగా సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్(ఎస్టిపిపి) పనితీరు తగ్గుముఖం పట్టిందని, దేశవ్యాప్తంగా 5వ ర్యాంకు నుంచి 65వ ర్యాంకుకు పడిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష్యం వల్లనే ఈ పరిస్థితి ఎదురైందని చెప్పారు. నిర్వహణ లోపాలు, సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల ఉత్పత్తి సామర్థం దెబ్బతిందని, ఒకప్పుడు దేశంలో ఆదర్శంగా నిలిచిన ఎస్టిపిపి నేడు ర్యాంకుల్లో వెనుకబడిందని, సింగరేణి ప్రతిష్టను దెబ్బతీసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అన్నారు.

## - సింగరేణి బొగ్గు నిల్వల కుంభకోణం

40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఎలా మాయం అయ్యిందని, ఇది మేం ప్రశ్నిస్తే లెక్కలు తక్కువ చేసి చూపిస్తున్నారన్నారు. రోజుకు 40 వేల టన్నులు చొప్పున స్టాక్ తగ్గిస్తున్నట్లు రికార్డులు చూపారని, రూ.1,600 కోట్ల విలువ చేసే 40 లక్షల టన్నుల బొగ్గు ఏమైంది? ఎవరి బాధ్య? అని మేం అంటే.. కేంద్ర బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి దొంగకే లేఖ రాసిండన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి సింగరేణికి ద్రోహం చేస్తున్నారని, మట్టి దిబ్బల మీద సేల్ బొగ్గు మీద బొగ్గు పోసి లేని బొగ్గును చూపిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ జన్కో వద్ద 25 లక్షల టన్నుల బొగ్గు ఉండాల్సి ఉంటే, 6 లక్షల టన్నులు మాత్రమే ఉందని, అంటే 76 శాతం లోటు ఉన్నట్లే అని చెప్పారు. యాదాద్రి వద్ద 11 లక్షల టన్నులు ఉండాల్సి ఉంటే, 2 లక్షల టన్నులు మాత్రమే ఉంది. అంటే 82 లోటు ఉందని, బొగ్గు ఉత్పత్తి నిజమే అయితే, లోటు లేకుంటే ఎందుకు జెంకో దగ్గర తక్కువ బొగ్గు ఎందుకుం ఉందని నిలదీశారు.

## - కాంగ్రెస్ చెత్త విధానాలు, అవినీతి వల్ల బొగ్గు ఉత్పత్తి పడిపోయింది

బి ఆర్ ఎస్ హయాంలో 2023లో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి ఉంటే, 202526 నాటికి 58 మిలియన్ టన్నులకు తగ్గిందని, బొగ్గు బావుల్లో వినియోగించే జెలిటిన్ స్టిక్స్ కొనుగోలులో కుంభకోణం చేశారన్నారు. సుమారు రూ. 300 కోట్ల అదనపు చెల్లింపులు జరిగాయని, అడ్డుకున్న జీవి రెడ్డి, వికె శ్రీనివాస్ అనే ఉన్నతాధికారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. డీజిల్ స్కాం చేసి, సంస్థకు నష్టం చేశారని, గతములో ఎన్నడూ లేని విధంగా డీజిల్ బాధ్యతను కాంట్రాక్టర్ కు అప్పగించి సంస్థకు నష్టం చేశారని ఆరోపించారు. పదేళ్లలో సింగరేణి కి జన్కో పడిన బకాయి 7 వేల కోట్లు. కాంగ్రెస్ రెండున్నరలో పడ్డ బకాయి 12,377 కోట్లు ఉన్నాడని, సింగరేణిని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. లాభాల్లో చూపకుండా అభివృద్ధి పేరిట పక్కన పెట్టిన 6,315 కోట్లు ఏమయ్యాయి? అని, ఫిక్స్డ్ డిపాజిట్లతో ఉన్న సింగరేణి నేడు 4300 కోట్ల వీదీ కి చేరిందని, 100 కోట్ల సీఎస్ఆర్ నిధులతో రేవంత్ ఫుట్ బాల్ ఆటలు ఆడాడన్నారు. సింగరేణి కార్మికుల కష్టార్జితాన్ని తన షోకుల కోసం ఖర్చు చేశారని, ఎన్నికల హామీలో చెప్పినవి అమలు చేయకుండా రేవంత్ రెడ్డి మోసం చేసిండన్నారు. కారుణ్య నియామకాల్లో కఠినంగా వ్యవహరిస్తున్నాడని, కెసిఆర్ వారం వారం మెడికల్ బోర్డు పెట్టి డిపెండెంట్ ఉద్యోగాలు ఇస్తే, రేవంత్ కారుణ్య నియామకాలు బందు పెట్టిండని, కేసీఆర్ 16,000 డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చిండని అన్నారు. కార్మికులపై పగ పట్టినట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నడని, మొన్న రామగుండంలో మీటింగ్ పెట్టి ప్రశ్నిస్తే రెండున్నర ఏళ్ల తర్వాత డిపెండెంట్ ఉద్యోగాల గురించి భట్టి మాట్లాడాడని, సింగరేణి ప్రైవేటీకరణ అంచుకు రేవంత్ రెడ్డి తీసుకెళ్లిండని, మనం పోరాడకుంటే ఆదానీ, అంబానీలకు అప్పచెప్పుతారని, మేనిఫెస్టోలో చెప్పిన ఒక్క అంశాన్ని అమలు చేయలేదన్నారు. సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అధికారులు నిరసనలు తెలియజేశారని, సింగరేణి కాపాడేందుకు బిఆర్ఎస్ మెరుగు రామ పోరాటం చేస్తుందన్నారు. రాజకీయాలకతీతంగా కార్మికులందరం కలిసి పోరాటం చేయాలని, సింగరేణిలో అవినీతిపై సిబిఐ విచరణ జరపాలి , సెంట్రల్ విజిలెన్స్ విచారణ జరపాలని కిషన్ రెడ్డి ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# పుల్లగూడెంలో ఘనంగా ప్రారంభమైన రైతు నేస్తం-సీడ్ మేళా

**పాల్వంచ టౌన్,జూన్ 23,ప్రభాత వార్త:**

పాల్వంచ మండలం పుల్లైగూడెం రైతు వేదికలో మంగళవారం "రైతు నేస్తం-సీడ్ మేళా 202627" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా మేళాను ప్రారంభించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా అధికారులు రైతులకు యూరియా యాప్ద్ ద్వారా విత్తనాలు,ఎరువులు ఎలా బుక్ చేసుకోవాలో వివరించారు. అలాగే అధిక దిగుబడి,ఎక్కువ లాభాలు అందించే విత్తనాల ఎంపిక,సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వరి బోనస్ రకాలైన బీపీటీ విత్తనాలు,పత్తి విత్తనాల ఎంపికపై రైతులకు సూచనలు చేశారు. మేళాలో సబ్సిడీ ధరలకు వరి,పత్తి విత్తనాలను అందుబాటులో ఉంచగా,నానో యూరియా,నానో డీఏపీ ఎరువులను ప్రదర్శించారు. టీవీ ప్రదర్శనల ద్వారా కొత్త సాగు పద్ధతులు,నానో



ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వ్యవసాయ శాఖ అధికారులు,సిబ్బంది,పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,పుల్లగూడెం రైతు వేదికలో ఈ సీడ్ మేళా జూన్ 30 వరకు కొనసాగనుంది. స్టాక్ పరిమితంగా ఉన్నందున ముందుగా వచ్చే రైతులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

## - సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు

**పినపాక,ప్రభాతవార్త,జూన్ 23:** మాదక దవ్యాల,మత్తు పదార్థాల వినియోగం, సరఫరా చట్టరీత్యా నేరమని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏడూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాల వినియోగం,సరఫరా చట్టరీత్యా నేరమని అన్నారు. స్థానిక ప్రజలు తమ నివాస పరిసరాల్లో మాదిగద్రవ్యల వినియోగం సరఫరా చేసినట్లు గుర్తించినట్లయితే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక ద్రుష్టి సాదించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగ రహిత సమాజానికి ప్రతి పౌరులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ స్థానిక పోలీస్ సిబ్బంది పౌరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ వద్దు ప్రభుత్వ స్కూల్ ముద్దు...

**- 58వ డివిజన్‌లో మా ఊరు.. మన అంగన్వాడీ బడిబాట**

**- కార్పొరేటర్ మహమ్మద్ దావూద్..**



**కొత్తగూడెం కార్పొరేషన్, జూన్ 23 ప్రభాతవార్త:**
ప్రైవేట్ స్కూల్ వద్దు ప్రభుత్వ స్కూల్ ముద్దని కొత్తగూడెం 58వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ దావూద్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో "మా ఊరి బడిబాట" కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా..పిల్లల మానసిక అభివృద్ధి, మేధాశక్తిని పెంపొందించే ఆటలు, నీతి కథలు ప్రతిరోజూ ఉంటాయన్నారు. స్కూల్‌కు వెళ్లే ముందే పిల్లలకు అక్షరాభ్యాసం చేసి, చదవడం, రాయడం నేర్పిస్తారని గుర్తుచేశారు. చిన్నారులు భయం లేకుండా, స్వేచ్ఛగా ఆడుకుంటూ నేర్చుకునే వాతావరణం ఉంటుందన్నారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలను సొంత బిడ్డల్లా చూసుకుంటారని కొనియాడారు. బడి మొదటి మెట్టు అంగన్వాడీ నుండే మొదలవుతుందని.. మన అంగన్వాడీ కేంద్రం పిల్లలకు రెండో ఇల్లులాంటిదన్నారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేద్దాం" అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. అనంతరం ఆటపాటలు, డాన్స్‌లతో పిల్లలు అందరినీ అలరించారు. అదేవిధంగా తల్లిదండ్రులు అంగన్వాడీ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ సూపర్‌వైజర్, చిన్నారులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న వ్యాయామశాలను పునరుద్ధరించాలి..




**రుద్రంపూర్, జూన్ 23 ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలో ఉన్న గౌతమ్ పూర్ కాలనీలో ఉన్న వ్యాయామశాల శిథిలావస్థలో ఉన్నందున ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎంపీ రజాక్ నాయకులు తో కలిసి కొత్తగూడెం ఏరియా జీఎం ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గౌతమ్ పూర్ కాలనీ లో నివసిస్తున్న సింగరేణి ఉద్యోగుల కుటుంబాలు, యువకులు, వ్యాయామశాల నందు వ్యాయామం చేసుకోవడం ఇబ్బందికరంగా ఉంది, ముఖ్యంగా వ్యాయామశాల ప్రారంభమై 30 సంవత్సరాలు కావస్తున్నవి, పురాతనమైనందు న బిల్డింగ్ యొక్క పైకప్పు పెచ్చులు ఊడుతూ జిమ్ చేసేటప్పుడు మీద పడుచున్నవి, వ్యాయామశాలలో ఉన్న పరికరాలు చాలా పాతవి అవడంతో వాటిని వాడడం చాలా ఇబ్బంది కలుగుచున్నదని అన్నారు. వాటిని తొలగించి కొత్తవి ఇచ్చే విధంగా చూడాలని కోరారు.

# కాంగ్రెస్ రైతు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ టౌన్, జూన్ 23, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని వ్యవసాయాభివృద్ధి సాధించాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న రైతు మేళా కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. పాల్వంచ మండలం జగన్నాథపురం రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళా ప్రారంభోత్సవంలో కలెక్టర్‌తో పాటు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నధాన్యానికి రూ.500 బోనస్ వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతు మేళాలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వరి, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల విత్తనాలు, నానో యూరియా తదితర వ్యవసాయ అవసరాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మండల రెవెన్యూ అధికారి దారా ప్రసాద్, ఎంపీడీవో రాజారావు, ఏడీఏ సుధాకర్ రావు, మండల వ్యవసాయ అధికారి శంభో శంకర్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు చౌగాని పాపారావు, భూక్యా కిషన్, సీఈఓ జి. లక్ష్మీ నారాయణ, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, రైతు నాయకుడు వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి

**- ఎస్పీ రోహిత్ రాజు**



**పాల్వంచ టౌన్, జూన్ 23, ప్రభాతవార్త:**
యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పిలుపునిచ్చారు. పాల్వంచ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలోని బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి చేరుకున్న ఎస్పీకి విద్యార్థులు గౌరవ వందనం అందజేయగా, వన మహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాలకు బానిసై యువత తమ భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రుల ఆశలను కూడా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు స్నేహితుల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని, వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, సినిమాల్లోని మంచి అంశాలను మాత్రమే స్వీకరించాలని సూచించారు. చదువు లేదా వ్యక్తిగత జీవితంలో ఒత్తిడి నుంచి బయటపడేందుకు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించాలని చెప్పారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో చాలామంది మోసాలకు గురవుతున్నారని, ఓటీపీ ట్రాప్‌లు, ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థినులు సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, మహిళల భద్రత కోసం జిల్లాలో షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో 1098 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. రోడ్డు భద్రతపై కూడా ఎస్పీ అవగాహన కల్పిస్తూ హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపడం, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్‌లోడ్ కారణంగా జరిగే ప్రమాదాల గురించి వివరించారు. సుమారు 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, ఎస్‌బీఐ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, ఎక్సైజ్ సీఐ ప్రసాద్, పోలీసు అధికారులు, పాఠశాల, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యునిగా మాధవ నాయక్

**కొత్తగూడెం, జూన్ 23 ప్రభాతవార్త:**



భారతీయ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలకు ఈమెయిల్ ద్వారా పి. మాధవ నాయక్ ను నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యునిగా నామినేట్ చేసినట్లు అధికారికంగా తెలియజేశారు. ఈ నియామకానికి సంబంధించిన ఆదేశాలు తక్షణమే అమల్లోకి రానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి జాతీయ స్థాయి కమిటీలో ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశాన్ని కల్పించిన శ్రీ కొత్తకాపు లక్ష్మారెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే సింగరేణిలో భారతీయ మజ్దూర్ సంఘ్ సిద్ధాంతాలను మరింత బలోపేతం చేయడానికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిని కొనసాగిస్తానని పేర్కొన్నారు. భారతీయ మజ్దూర్ సంఘ్‌లో నిస్వార్థంగా, క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని ఈ నియామకం మరోసారి నిరూపించిందని అన్నారు. కార్మిక సంక్షేమం, పరిశ్రమ ప్రగతి మరియు దేశాభివృద్ధి అనే బీఎంఎస్ మూల సిద్ధాంతాలను ఆచరిస్తూ ప్రతి కార్యకర్త బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాండరైజేషన్ కమిటీ సభ్యులు టీఎస్ పవన్ కుమార్, కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జీవీ కృష్ణారెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు బి. రామ్ సింగ్, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలి పాక రవి, కొత్తగూడెం ఏరియా కార్యదర్శి కాసర్ల మోహన్ లు అభినందనలు తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ: కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్, జూన్ 23, ప్రభాతవార్త:**



మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకునే మొహర్రం పండుగ నిలుస్తుందనీ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని పీరీల చావిడిలో జరుగుతున్న మొహర్రం ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మొహర్రం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని కులాలు, మతాలకు చెందిన ప్రజలు స్నేహభావంతో మెలగాలని, అన్ని మతాల సారాంశం మానవత్వమేనని పేర్కొన్నారు. తోటి వారికి సహాయం చేస్తూ సోదరభావంతో జీవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భారతదేశ ఐక్యత, వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ప్రజలు పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు మహమ్మద్ ఇసాక్, 47వ డివిజన్ ఇన్‌చార్జి వాసుమల్ల సుందర్‌రావు, షేక్ ఖాజా మీయా, షేక్ మదార్, సయ్యద్ కరీం, షేక్ జానీ, 46వ డివిజన్ నాయకుడు షేక్ ఖాజా బాబి, బూసి శ్రీను, యాటా నాని, అక్కల రాంబాబు, గాజుబోయిన తిరుమలరావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన మేళా - రైతులకు అధునాతన విత్తనాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన

ఎర్రుపాలెం, జూన్ 23, ప్రభాతవార్త:

ఎర్రుపాలెం మండలంలోని ఎర్రుపాలెం, మీనవోలు, జమలాపురం, ఇనగాలి, బుచ్చిరెడ్డిపాలెం రైతువేదికలో మంగళవారం భారీ స్థాయిలో విత్తన మేళా నిర్వహించబడింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు, కొత్త రకాలు, మరియు ప్రభుత్వం బోనస్ కోసం ఎంపిక చేసిన 7 సన్న రకాలపై మరియు ఎల్నినో ప్రభావం వల్ల పంట మార్పిడి(అపరాల సాగు) వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమానికి మీనవోలు రైతువేదికలో ఏఎంసీ చైర్మన్ బందారు నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని విత్తన మేళాను ప్రారంభించారు మాట్లాడుతూ,ఖరీఫ్/రబీ సీజన్ కోసం ధృవీకరించిన 7 సన్న రకాల విత్తనాల వినియోగించుకొని బోనస్ పొందాలని సూచించారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి" అని సూచించారు. ఏవో బోయినపల్లి సాయి



శివ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వల్ల వర్షాలు సరిగ్గా కురిసే అవకాశం లేనందున రైతులు పత్తి, వరి బదులుగా అపరాల సాగు వైపు మొగ్గుచూపాలని చెప్పారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై ఈనెల 25న జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు

**బోనకల్, ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ఉపాధ్యాయ,ఉద్యోగ విద్యావ్యతిరేక విధానాలపై ఈనెల 25వ తేదీన జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని మంగళవారం నాడు జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యన్ ఇపి2020 రద్దు చేయాలి.పాఠశాలల మూసివేతను మానుకోవాలి.అవసరమైన ప్రాంతాల్లో నూతన పాఠశాలలు తెరవాలి. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపునిస్తూ ఆర్టిఇచట్టాన్ని సవరించాలి.సిపియస్ విధానాన్ని రద్దు



చేసి ఓపీఎస్ విధానాన్నిపునరుద్ధరించాలి.పెండింగ్ డిఏ లను మంజూరు చేయాలి. పిఆర్సీనిఅమలు చేయాలి.పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, ఎఫ్ డబ్ల్యుఎఫ్ మండల కన్వీనర్ జిల్లా కోటయ్య, రేఖం శీను, కే సురేష్, వీరభద్ర స్వామి, పాల్గొన్నారు.

## విత్తనమేలపై రైతుల అవగాహన సదస్సు

**- ఏఓ రాజుకుమార్**

ఆళ్లపల్లి జూన్ 23 ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో రానున్న వర్షాకాలం సాగుపై రైతులు వేసే పంటలు ప్రభుత్వం ఏ విత్తనాలు అయితే వాడాలని నిర్ణయించిందో ఆ విత్తనాలే రైతులు పంటలు పండించాలని వ్యవసాయ శాఖ అధికారి రాజ కుమార్ అన్నారు. మంగళవారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తనమేల పై రైతులందరకు అవగాహన కల్పించామని ప్రతి రైతు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే ప్రభుత్వం ఏ విత్తనాలు అయితే వాడాలని తెలియజేసిందో అదే విత్తనాలను పంటలుగా పండించాలని వారికి తెలియజేశారు. మరియు నానో యూరియా, డీఏపికి యూరియాకు



బదులుగా స్ప్రే చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు విత్తన డీలర్లు ఏ ఈ ఓ సరిత తదితరులు పాల్గొన్నారు.

## పాపకొల్లులో ఉత్సాహంగా వన మహోత్సవం

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 23:

మండల పరిధిలోని పాపకొల్లు గ్రామపంచాయతీలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలను ఉద్దేశించి ఎంపీడీవో తాళ్లూరి రవి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ, వర్షపాతం పెంపు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించడంలో మొక్కల పెంపకం అత్యంత ముఖ్యమని తెలిపారు. కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు కూడా చేపట్టాలని సర్పంచులు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షి ంచే బాధ్యత తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, కాలుష్యరహిత గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. మండల ప్రజలందరూ



వనమహోత్సవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, మొక్కల నాటడం, వాటి సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదావత్ రాంబాబు, ఉపసర్పంచ్, తోట రామారావు, వార్డు సభ్యులు, ఏపీఓ రామారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం



కొత్తగూడెం టౌన్, జూన్ 23 ప్రభాతవార్త:

డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలను బీజేపీ నాయకులు స్మరించుకున్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు భైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశ సమైక్యత , సమగ్రత కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడిగా, ఆయన జాతీయ విధానాలపై బలమైన ముద్ర వేశారు. ఆయన ఆశయాలను, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని, బలమైన మరియు సమగ్రమైన భారతదేశాన్ని నిర్మించడానికి మనం అందరం కృషి చేయాలి. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు ఏ దేశమే దో విధాన్ దో సమిధాన్ దో నిషాన్ నైచలేగా నయించలేగ అనే నినాదాన్ని కాశ్మీర్ ప్రజల కోసం భారతదేశ ఐక్యత కోసం పోరాటం చేసిన మహనీయుడు ఆనాడు భారతీయ జనసంఘ్ యొక్క స్ఫూర్తిదాయకమైన విధానాలని భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించడానికి తోడ్పాటును అందించాయి ఆ యొక్క స్ఫూర్తితోనే భారత ప్రధాని ఆర్టికల్ 370రద్దుచేసి కాశ్మీర్ ప్రజలకి స్వేచ్ఛ వాయువులని ప్రసాదించడంలో భారతీయ జనతా పార్టీ సఫలమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి , జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి , రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు సలీం, జిల్లా కార్యవర్గ సభ్యులు పైడిపాటి రవీందర్, నాయకులూ, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




## డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోండి: ఎస్ఐ మధు ప్రసాద్..

**- జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం**

ములకలపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :



మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ములకలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మధు ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన"మాదక ద్రవ్యాల వినియోగం – దుష్పరిణామాలు" అంశంపై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువతను పెడదోవ పట్టిస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్షణికానందం కోసం అలవాటు పడే ఈ వ్యసనాలు జీవితాలను నాశనం చేయడమే కాకుండా కుటుంబాలను కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తాయని హెచ్చరించారు.విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, మంచి అలవాట్లు అలవరచుకోవాలని, చెడు స్నేహాలు మరియు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. స్నేహితుల ఒత్తిడికి లొంగకుండా విద్య, లక్ష్యాలపై దృష్టి సారించాలని అన్నారు.అలాగే తమ పరిసరాల్లో ఎవరైనా డ్రగ్స్ లేదా గంజాయి విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలి...

**- నలంద కళాశాలలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం**

లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:



యువత, విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని లక్ష్మీదేవిపల్లి ఇంచార్జి ఎస్హెచ్ఓ అఖిల, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. లక్ష్మీదేవి పల్లి పోలీసుల ఆధ్వర్యంలో నలంద కాలేజీలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో 1908 టోల్ ఫ్రీ నెంబర్, డ్రగ్స్ అబ్యూస్ మరియు ఇల్లిసిట్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కల్పించారు, సుమారు 140 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు విత్తన మేళాలను సద్వినియోగం చేసుకోవాలి...

**- జగన్నాధపురం రైతు వేదికలో విత్తన మేళా ప్రారంభం**

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం, జూన్ 23 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. మంగళవారం పాల్వంచ మండలం జగన్నాధపురం రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం మేళాలో ఏర్పాటు చేసిన విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి, విత్తనాల ప్యాకెట్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి వాటి ప్రామాణికతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన, నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు అందించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. రైతు వేదికలలో నిర్వహిస్తున్న ఈ విత్తన మేళాల్లో సన్న రకాల వరి విత్తనాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. జిల్లాలోని 43 రైతు వేదికల ద్వారా విత్తన మేళాలు నిర్వహిస్తున్నామని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టామని తెలిపారు. యూరియా బుకింగ్‌ను కూడా యాప్ ద్వారా నిర్వహిస్తున్నామని, రైతులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. యూరియా బుకింగ్ యాప్, విత్తనమేలపై రైతులలో అవగాహన కలిగించాలని వ్యవసాయ శాఖ అధికారులని ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయం, విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, వ్యవసాయ అవసరాలన్నీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం విత్తన మేళా ద్వారా విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు, యూరియా బుకింగ్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులకు కలెక్టర్ చేతులమీదుగా విత్తనాలు, యూరియా అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సోసిటీ ఛైర్మెన్ కొత్వాల శ్రీనివాస్, తాసిల్దార్ ధారా ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి

**- జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన ప్రత్యేక అధికారి శ్రీధర్**



**కొత్తగూడెం, జూన్ 23 ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలపై మంగళవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్ జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అన్ని శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజావాణి, గ్రామసభల ద్వారా అందిన భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించిన మొత్తం 16,549 దరఖాస్తుల్లో 11,309 దరఖాస్తులను పరిష్కరించగా, 5,240 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు. ఫైల్ క్లియరెన్స్, పారిశుధ్యం, వైద్య ఆరోగ్య సేవలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లాలో గణనీయమైన పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆరోగ్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించినట్లు తెలిపారు. గృహనిర్మాణ కార్యక్రమంలో భాగంగా 4,727 గృహప్రవేశాలు నిర్వహించగా, ఇందిరమ్మ గృహాల కోసం రూ.385.55 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,095 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించడంతో పాటు 2,036 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు .వ్యవసాయ రంగంలో 21,952 మంది రైతులకు సన్నబియ్యానికి బోనస్‌గా రూ.67.81 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. 40,742.480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 5,249 మంది రైతులకు రూ.96.63 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. రాష్ట్రంలోనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను మొదటగా పూర్తి చేసిన జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం నిలిచిందన్నారు. రైతు భరోసా పథకం కింద 2,07,391 మంది రైతుల ఖాతాల్లో రూ.1,044.40 కోట్లు జమ చేయగా, రైతు బీమా ద్వారా 1,924 మంది రైతు కుటుంబాలకు రూ.96.20 కోట్లు అందించినట్లు తెలిపారు. రుణమాఫీ కింద 55,234 మంది రైతులకు రూ.386.15 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. విద్యుత్ శాఖ ద్వారా గండుగులపల్లి గ్రామాన్ని మోడల్ సౌరశక్తి గ్రామంగా అభివృద్ధి చేసినట్లు కలెక్టర్ వివరించారు. విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో విస్తృత స్థాయిలో ప్లాంటేషన్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. వెదురు సాగును ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. పోడు వ్యవసాయం కోసం అడవుల నరికివేతను నివారించేందుకు గుత్తికోయ గిరిజనులకు అవగాహన సదస్సులు నిర్వహించి అటవీ సంపద పరిరక్షణపై చైతన్యం కల్పించినట్లు వివరించారు.ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్... ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. గిరిజనులు, పీవీటీజీ కుటుంబాల సంక్షేమం, జీవనోపాధి అభివృద్ధి, విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన చర్యలను వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గిరిజనులకు చేరవేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తోందన్నారు.అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ గోదావరి నది తీర పునరుద్ధరణ కార్యక్రమం ద్వారా సాధించిన ఫలితాలను ప్రత్యేక అధికారికి వివరించారు. దశాబ్దకాలంగా చెత్త డంపింగ్ కేంద్రంగా మారిన గోదావరి నది తీర ప్రాంతాన్ని సమగ్ర కార్యాచరణతో శుభ్రపరిచి పునరుద్ధరించిన విధానాన్ని వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, ఐదు ఎకరాల భూమిని తిరిగి వినియోగంలోకి తీసుకురావడం, 10 వేల యూకలిప్టస్ మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టినట్లు తెలిపారు. అక్టోబర్ 2025 నుంచి ఫిబ్రవరి 2026 వరకు ఐటీడీఏ, గ్రామపంచాయతీ అధికారులు, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేసి విశేష ఫలితాలు సాధించినట్లు తెలిపారు .జిల్లా ప్రత్యేక అధికారి శ్రీధర్ మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను విజయవంతంగా అమలు చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని శాఖలు ప్రణాళికాబద్ధంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మంచి ఫలితాలు సాధించాయని అన్నారు. ప్రభుత్వం మిషన్ మోడ్‌లో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని 99 రోజులకే పరిమితం చేయకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. ప్రజావాణి, గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని అన్నారు. ప్రతి శాఖ తమ లక్ష్యాలను నిర్దేశించుకుని కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో ఎదురైన సవాళ్లు, వాటిని అధిగమించేందుకు తీసుకున్న చర్యలను నమోదు చేసి ఉత్తమ విధానాలుగా అభివృద్ధి చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు, కార్యాలయాల పరిశుభ్రత, పాత ఫైళ్ల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్రనాథ్, డిఆర్ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఫిట్నెస్ లేని బడి బస్సులపై చర్యలు తీసుకోవాలి

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీవోకి వినతి**

**చుంచుపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు బస్సు ఫిట్నెస్ లపై సమగ్ర విచారణ జరపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ కోరారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆర్టీవో రాజశేఖర్ ను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ... పరిమితీ కంటే ఎక్కువ మొత్తంలో విద్యార్థుల్ని బస్సులో ఎక్కిస్తూ ప్రమాదాలకు గురి చేస్తున్నటువంటి విద్యాసంస్థలపై, లైసెన్సులు లేకుండా మైనర్ డ్రైవర్లను నియమించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటాలాడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల కళాశాలల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా విద్యా సంవత్సరం పునఃప్రాంభం అయిన కూడా ఇంకా ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన మొత్తం 254 బడి బస్సులు ఉన్నాయినీ, ఫిట్‌నెస్ పూర్తి చేసుకున్నవి అందులో ఇప్పటి వరకు 156 బస్సులు మాత్రమే ఆర్టీఏ అధికారుల వద్ద ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకున్నాయి, మిగిలిన 98 బస్సులు ఇంకా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాల్సి ఉందినీ వీటిపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి బస్సుకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పర్మిట్, కాలుష్య నియంత్రణ పత్రాలు ఉండాలినీ కానీ వాటిని కొని విద్య సంస్థలు నిబంధనలు పాటించడం లేదని అన్నారు. బస్సులో అగ్నిమాపక పరికరం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మరియు (అత్యవసర ద్వారం) సరిగ్గా పని చేసేవిధంగా తక్షణమే జిల్లా అధికారయంత్రగం తనిఖీలు చెప్పాటాలినీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఇనపల్లి పవన్ సాయి జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, నాయకులు కళ్యాణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శేషుకుమార్ కుటుంబానికి టి.ఎన్.ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**కొత్తగూడెం టౌన్, జ్జై 23 ప్రభాతవార్త:** కొత్తగూడెం కార్పొరేషన్



పరిధిలోని గాజులరాజం బస్తికి చెందిన మున్సిపల్ తాత్కాలిక కార్మికుడు గూడూరి శేషుకుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. శేషు కుమార్ కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకున్న "టీఎన్ఆర్ ట్రస్ట్" చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు తాండ్ర నాగబాబు, నరాటి ప్రసాద్, తాండ్ర బుచ్చిబాబు, కోడుమూరి పుల్లారావు సోమవారం అతని కుటుంబాన్ని కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాజులరాజ్యం బస్తి వాసులు కోండ్రు శేఖర్, శ్యామ్, అడప నవీన్, వరప్రసాద్, మహేష్, సతీష్, గోపీ, అజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసిన టౌన్ ఏసీపీ

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

డ్రగ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ హైస్కూల్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రధమ, ద్వితీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఖమ్మం టౌన్ ఏసీపీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..యువత మాదక దవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యంతో పాటు జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడినవారు విచక్షణ కోల్పోయి ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితిల్లో అఘైత్యాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, స్కూల్ ప్రిన్సిపాల్,



ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# రఘునాధపాలెం గిరిజన గ్రామాలకు రూ.110 కోట్లు ఇవ్వండి

- కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ
- వరద నీటి కాలువల నిర్మాణానికి నిధుల కోసం విజ్ఞప్తి
- 37 పంచాయతీల్లో 28 ఏజెన్సీ, గిరిజన గ్రామాలు
- శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండలంలో ఏజెన్సీ, గిరిజన గ్రామ పంచాయతీలకు వరద నీటి కాలువలు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం కోసం రూ.110 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేతజౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. సోమవారం రాసిన ఈ లేఖలో మండలంలోని డ్రైనేజీ సమస్యలను మంత్రి వివరించారు. మండలంలో మొత్తం 37 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో 28 ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు. వర్షాకాలంలో సరైన వరద నీటి కాలువలు లేక ఈ గ్రామాలు తీవ్ర నీటి నిల్వ, పారిశుధ్య సమస్యలను ఎదుర్కొంటున్నాయని, గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా వరద నీటి కాలువలు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ పనులకు రూ.110 కోట్లు అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన తన నియోజకవర్గ పరిధిలోని ఈ గిరిజన ప్రాంతాలకు సరిపడా స్థానిక వనరులు లేనందున, గ్రామీణాభివృద్ధి లేదా గిరిజన ప్రాంత అభివృద్ధి పథకాల ద్వారా నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని తుమ్మల కోరారు. ప్రతిపాదిత పనులు ఈ గిరిజన ప్రాంతాల్లో పారిశుధ్యం, ప్రజారోగ్యం, జీవన పరిస్థితులు, మొత్తం మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరుస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. డీపీఆర్‌తో పాటు గ్రామ పంచాయతీల జాబితాను లేఖకు జతచేస్తూ, నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించాలని కేంద్ర మంత్రిని ఆయన అభ్యర్థించారు.

# ఉష్ణోగ్రతలో మార్పు గుండెపై అధిక భారం

- ప్రముఖ గుండె చికిత్స నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ
- స్తంభాద్రి హాస్పిటల్‌లో విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత గుండె వైద్య శిబిరం



**ఖమ్మం వైద్య విభాగం,జూన్ 23(ప్రభాతవార్త):**

వాతావరణం లో మార్పు కారణంగా గుండెపై అధిక భారం పడే అవకాశం ఉందని స్తంభాద్రి హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ అన్నారు. మంగళవారం విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఆర్. రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో విశ్రాంత పోలీసు అధికారులు వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ విశ్రాంత పోలీసు అధికారులు,వారి కుటుంబ సభ్యులకు సవివరంగా వైద్య పరీక్షలు నిర్వహించి,వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ, వర్షాకాలంలో వాతావరణంలో తేమ శాతం పెరగడం, ఉష్ణోగ్రతల్లో మార్పులు



చోటుచేసుకోవడం వల్ల గుండెపై అదనపు భారం పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు రక్తపోటును (బీపీ) క్రమం తప్పకుండా పరీక్షి  ంచుకోవాలని, ఆహారంలో ఉప్పు మరియు నూనె పదార్థాలను తగ్గించాలని సూచించారు. అలాగే ఇంటి వద్దనే తేలికపాటి వ్యాయామాలు చేయడం, శుభ్రత పాటించడం, అంటువ్యాధులు మరియు ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. విశ్రాంత పోలీసు అధికారుల ఆరోగ్యానికి ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్ పేర్ల హర్ష తేజ కు పోలీస్ అధికారుల సంఘం పుష్ప గుచ్ఛం అందించి సత్కరించినారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం సభ్యులు మద్దెల ప్రసాదరావు,ఎస్ సంజీవరావు, సుంకరి మురళి,జి కృష్ణారావు, వై భోగేశ్వరరావు,పి ఆర్ ఓ ఇషాక్ పాషా, వైద్య సిబ్బంది, విశ్రాంత పోలీసు అధికారులు

# ఆదర్శ గ్రామముగా చిమ్మపూడి

- గ్రామ సర్పంచ్ కోటేరు నర్సిరెడ్డి
- గ్రామ అభివృద్ధికి తోడ్పాటున అందిస్తున్న సర్పంచ్
- ప్రధాన సమస్యలపై సర్పంచ్ దృష్టి

**రఘునాధపాలెం, ప్రభాతవార్త జూన్ 23:**



చిమ్మపూడి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ మరియు గ్రామంలోని నెలకొన్న ప్రధాన సమస్యలపై గ్రామ సర్పంచ్ అయిన కోటేరు నర్సిరెడ్డి దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు గ్రామంలోని నెలకొన్న సమస్యలపై సర్పంచ్ స్పందిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిమ్మపూడి గ్రామాన్ని ప్రజలందరూ పరిశుభ్రంగా ఉంచాలని దానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన అన్నారు గ్రామంలోని చెత్తకుప్పలు మరియు డ్రైనేజీలో పెరిగిపోయినటువంటి వ్యర్థాలను ఎప్పటికప్పుడు గ్రామ సిబ్బందితో క్లీన్ చేస్తూ ఉన్నారు గ్రామ మున్సిపాలిటీ వ్యాన్ ద్వారా గ్రామంలోని ఉన్నటువంటి తడి చెత్త, పొడి చెత్త కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తున్నారు రానున్న వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని విష జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు ప్రజలకు కష్టం వస్తే నేనెప్పుడూ ముందు ఉంటానని ఆయన తెలిపారు చిమ్మపూడి గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తానని భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం మహాసభను జయప్రదం చేయండి

**రఘునాధపాలెం, ప్రభాతవార్త జూన్ 23:**

అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా10 వ మహాసభ వేపకుంట్లలో జరిగే ప్లేస్ ని పరిశీలించి. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్ రావు మాట్లాడుతూ మండలం వేపకుంట్ల గ్రామంలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) పదవ మహాసభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోని రఘునాధపాలెం మండల అధ్యక్షులు పొట్లపల్లి ప్రసాద్. జాన్ రెడ్డి. విజయ్. వేపకుంట్ల గ్రామ కార్యదర్శి మేక రంగారావు. కొండలరావు. లేళ్ల రాంబాబు. కూరాకుల రాంబాబు. మిట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# విబిజీరాంజీ వద్దు... ఎన్ఆర్ఈజీఎస్ కావాలి..

- ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యంచేసే కుట్రలని తిప్పికొడతాం
- కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

**కొత్తగూడెం టౌన్, జూన్ 23 ప్రభాతవార్త:**




వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనిలో వి బి జీ రాంజీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, ఉపాధి కార్మికుల హక్కులను కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య, అధ్యక్షులు వి పూర్ణచందర్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని విమర్శించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని పునరుద్ధరించి పటిష్టంగా అమలు చేయాలని, ఏటా వంద రోజులకు కాకుండా 200 రోజులు పని కల్పించి, దినసరి వేతనం రూ.700లు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కార్మికుడు అంగవైకల్యం పొందినా, మరణించినా రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు, పని ప్రదేశాల్లో నీడ, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బికెఎంయు, ఏఐకెఎస్, సిపిఐ నాయకులు ఎస్డీ సలీం, ముత్యాల విశ్వనాథం, సప్పా నాగేశ్వరరావు, కొమరం హనుమంతరావు, వేములపల్లి శ్రీను, పద్మజ, నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, గుర్రం వెంకటేశ్వర్లు, అజ్మీర శ్రీనివాస, వాడే లక్షి  ్మ, బానోత్ రవి, భూక్య బిక్కులాల్, వజ్జా రాజేశ్వరి, శనగరపు శ్రీనివాసరావు, దినేష్, నామ పండు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# నేరెళ్ల చెరువును అభివృద్ధి చేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు రైతులు వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23:**

మణుగూరు మండలం నేరెళ్ల చెరువు అభివృద్ధి పనులు చేపట్టి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ మంగళవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు రైతులు, గ్రామ ప్రజలు క్యాంపు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కట్టు వాగుపై ఉన్న చెక్ డ్యామ్ ఎత్తును పెంచి, వాగులో పేరుకుపోయిన పూడికను తొలగించి వర్షపు నీరు నేరెళ్ల చెరువులోకి మళ్లేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే చర్చి సమీపంలో నిర్మిస్తున్న బ్రిడ్జి కారణంగా చెరువుకు వచ్చే నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా సాంకేతిక మార్పులు చేయాలని, ముత్యాలమ్మ గుడి నుండి ఐలమ్మ నగర్ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని, వర్షాకాలానికి ముందే ఈ పనులు పూర్తి చేయాలని కోరారు. వినతిపై ఎమ్మెల్యే పాయం సానుకూలంగా స్పందిస్తూ



అధికారులతో చర్చించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, టి. గోపయ్య, కె. వెంకన్న, వి. రాంబాబు, ఎం. నరసింహారావు, కె.శ్రీను, ఎన్. వీరమల్లు, డి. వినోద్, టి. యాదగిరి, డి. రవి, ఎం. కృష్ణా, పి. వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు, కె. వీరన్న తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ ప్రైవేటీకరణను ఐక్యంగా అడ్డుకోవాలి

**- టీజీపీఈ జేఏసీ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు,**

**కార్మిక సంఘం - 1535 రాష్ట్ర అధ్యక్షులు ఎంఏ వజీర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23:**






మణుగూరుపీకే ఓసి2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే అప్పగించాలని, మణుగూరు ఓసి పర్మిషన్ ఎక్స్టెన్షన్ తీసుకురావాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను రెండో రోజు మంగళవారం సింగరేణి కాలరీస్ వర్క్స్ యూనియన్ (ఏఐటీయూసీ )అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సంస్థను కాపాడు కునేందుకు ప్రత్యేక కార్యాచరణతో అందరిని కలుపుకుని ఐక్యంగా ఉద్యమిస్తా మని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు పట్టవా అని ఆయన ప్రశ్నించారు. ఒకప్పుడు మణుగూరు సింగరేణిలో వేలాది మంది కార్మికులతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. సింగరేణిపై ఆధారపడి స్కూళ్లు, హాస్పిటళ్లు, వ్యాపార సంస్థలు పెరిగాయన్నారు. అయితే, ఇప్పుడు ఉన్న బొగ్గు బావులను ప్రైవేటుపరం చేస్తూ, కొన్నింటిని మూసేసే పరిస్థితి తేవడం దుర్మార్గామన్నారు. సింగరేణిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన గుమస్తాలు, కోల్ ట్రాన్స్‌పోర్ట్, లారీ ఓనర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు, చిన్న వ్యాపారస్తుల బతుకులు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న ఓసికి కేవలం 2027 వరకే పర్మిషన్ ఉండడంతో కార్మికులు, స్థానిక ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతోందని అన్నారు. దీనిపై గత 48 గంటలుగా ఏఐటియుసి మణుగూరులో ఆందోళన చేస్తున్నా, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడం సరైన విధానం కాదన్నారు. ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి సింగరేణిని కాపాడుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మాట్లాడుతూ. సింగరేణి అభివృద్ధి కొరకు ఈ ప్రాంత ప్రజలను ఒప్పించి అనేక గ్రామాలను ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు ఉన్న బ్లాకులను ప్రైవేటుపరం చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. శివలింగాపురం లాంటి గ్రామాల్లో సంవత్సరాల తరబడి సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని ఆనాడే సర్వేలు చెప్పాయన్నారు. కొత్త బొగ్గు బావుల కోసం ప్రయత్నం చేయాలే తప్ప, ఉన్న వాటిని మూసేయవద్దన్నారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ దీక్షలకు రెండవ రోజు సిపిఎం, సిఐటియు, కాంగ్రెస్, ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్ అసోసియేషన్, క్లాత్ అండ్ మర్చంట్ అసోసియేషన్, చాంబర్ ఆఫ్ కామర్స్, ఎల్ఐసి ఏజెంట్లు, లయన్స్ క్లబ్, ఒగ్గుముట, గుమస్తాల సంఘం, బార్ షాప్ అసోసియేషన్, ఆర్టీసీ కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, పట్టణ ప్రముఖులు విచ్చేసి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై. రామ్ గోపాల్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వర్, ఉపాధ్యక్షులు ఎం.వి. రామ నరసయ్య, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, శనిగరపు కుమారస్వామి, ఆదర్ల సురేందర్, ఆడెపు రాజశేఖర్, బి. సురేందర్, రవి, ఇమాముద్దీన్, నారాయణ, సతీష్, సాయి ప్రకాష్ చారీ, శరత్, పూర్ణచందర్, శరత్, సాయి, ఎస్కే సర్వర్, హుస్సేన్, నాగేశ్వరరావు, మల్లెల కిషోర్ బాబు, ఎడారి రమేష్, సోందే కుటుంబరావు, తోట రమేష్, గడ్డం వెంకటేశ్వర్లు, సుజాత, బోశెట్టి సంపత్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రైవేటీకరణను ఐక్యంగా అడ్డుకోవాలి

**- టీజీపీఈ జేఏసీ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు, కార్మిక సంఘం 1535 రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఏ వజీర్వ**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23:** విద్యుత్ రంగ ప్రైవేటీకరణను




ఐక్య ఉద్యమాలతో అడ్డుకోవాలని టీజీపీఈ జేఏసీ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు, కార్మిక సంఘం1535 రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఏ వజీర్ పిలుపునిచ్చారు. వైటీపీఎస్ లోని కోల్, యాష్ ప్లాంట్ల ప్రైవేటీకరణ ప్రతిపాదనలను నిరసిస్తూ టీజీపీఈ , టీఈఈ జేఏసీల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరుబిటిపిఎస్ లో భారీ ధర్నా, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వజీర్ మాట్లాడుతూ ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్నా యాజమాన్యం స్పందించకపోవడం దారుణమన్నారు. వైటీపీఎస్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ కన్వీనర్లు ఎస్. శ్రీనివాస్ రెడ్డి, చందు మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా త్వరలోనే వైటీపీఎస్ లో సెంట్రల్ జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నిరసనలో వివిధ విద్యుత్ సంఘాల నాయకులు బి. రవి ప్రసాద్, మహేష్, రమేష్, వి. ప్రసాద్, బి. సత్యనారాయణ, పి. సాంబ, టి. శోభన్, సిద్దుల హుస్సేన్, కృష్ణకాంత్, వి. అనిల్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

**- ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలి**

**- అశ్వాపురం సిఐ సిలివేరు ఎల్లయ్య**

**అశ్వాపురం, ప్రభాతవార్త జూన్ 23:** అశ్వాపురం మండలం కేంద్రంలో బస్టాండ్ సెంటర్ లో ఆటో డ్రైవర్లకు సిఐ యల్లయ్య భద్రతా నియమాల గురించి తగు సలహాలు,చూచనలు ఇవ్వడం జరిగింది.ప్రతీ ఆటో డ్రైవర్ కు లైసెన్స్ తో పాటు వాహనానికి సంబంధించిన కాగితాలు తప్పకుండా ఉండాలని,అవి లేకుండా ఆటో లు నడపొద్దని,అలాగే భద్రత నియమాలు పాటించాలి అని,మద్యం సేవించి ఆటోలు నడపొద్దని,ఆది చట్ట విరుద్ధమని,నియమాలు పాటించకుండా ఎవరు ఆటో నడిపినా లైసెన్స్ రద్దు చేపిస్తామని డ్రైవర్ల ను హెచ్చరించారు.అలాగే క్రైమ్ లు జరగకుండా పాటించాలని ప్యాసింజర్ల కు జాగ్రత్తలు చెప్పాలని,అలాగే ఇన్సూరెన్స్ కూడా తప్పకుండ ప్రతీ ఒక్కరు చేపించుకోవాలని,మీ భద్రతే మీ కుటుంబాల భద్రత అని తెలియజేసారు, ఈ అవగాహనా సదస్సు లో పోలీస్ సిబ్బంది మరియు మూడు యూనియన్ల డ్రైవర్లు పాల్గొన్నారు.




# రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23:**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మణుగూరు మండలం గుట్ట మల్లారం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నెల 23 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే సదస్సుల ద్వారా ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు భరోసా, రైతు బీమా పథకాలతో పాటు ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచామన్నారు. అధికారులు ఇచ్చే సూచనలు పాటిస్తూ రైతులు అధిక దిగుబడులు సాధించాలని కోరారు. అనంతరం ఆయన రైతులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ




కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఏడిఏ బి.తాతారావు, వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు కారం పూజిత , పూనెం రమేష్ , కలబోయిన మాధవరావు గాండ్ల సురేష్ , కూచిపూడి బాబు, పీరినాకి నవీన్, దొబ్బల వెంకటప్పయ్య , పొలామూరి రాజు రైతులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై సీపీఐ నిరసన

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23:**

రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మణుగూరు తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సరెడ్డి



పుల్లారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు తక్షణమే విత్తనాలు సరఫరా చేయాలని, పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. రూ. 2 లక్షల పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని, నకిలీ విత్తనాలు అమ్ముతున్న ప్రైవేట్ వ్యాపారులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మాధవికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు మంగి వీరయ్య, ఎడారి రమేష్, మున్న లక్ష్మీ కుమారి, దుర్గాల సుధాకర్, జక్కుల రాజబాబు, సోందే కుటుంబరావు, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌కు కాంగ్రెస్ నేతల సవాల్

- అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా..
- కోరం కనకయ్యపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి
- కాంగ్రెస్ శ్రేణుల హెచ్చరిక



**ఇల్లందు, జూన్ 23, ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ బహిరంగ చర్చకు సిద్ధమైతే తాము ఎప్పుడైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఇల్లందులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ యదళ్లపల్లి అనసూయ, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ల సూర్యం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఇటీవల చేస్తున్న విమర్శలకు ఘాటుగా స్పందించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య నాలుగు దశాబ్దాలుగా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గెలిచినా, ఓడినా ప్రజలతోనే మమేకమై ఉండే నాయకుడు కోరం కనకయ్య అని కొనియాడారు. అలాంటి నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తన రాజకీయ ప్రయాణాన్ని ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచించిన నేతలు, గతంలో పార్టీలు మారిన విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. అభివృద్ధి పనులపై చర్చిస్తే వాస్తవాలు బయటపడతాయని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇప్పటివరకు రూ.517.70 కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చారని తెలిపారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో బస్సు సర్వీసులు పెరగడంతో పాటు ఆర్టీసీలో సుమారు 400 ఉద్యోగాల భర్తీ జరిగిందన్నారు. గతంలో 30 పడకల ఆస్పత్రిగా ఉన్న ప్రభుత్వ వైద్యశాలను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్పులు, నీటి మళ్లింపు అంశాలపై హరిప్రియ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. గార్ల మండలం రాంపురం వంతెన నిర్మాణానికి కేంద్రం రూ.20 కోట్లు మంజూరు చేసిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అభివృద్ధి అంశాలపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే కోరం కనకయ్యపై ఇకపై నిరాధార ఆరోపణలు చేస్తే తగిన రీతిలో ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము, పలువురు వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఎరువులు, విత్తనాల దుకాణాలపై పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు...

- కల్తీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తప్పవు

**గుండాల జూన్ 23 ప్రభాతవార్త :**



నకిలీ ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను కట్టడి చేస్తూ..నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతులకు అందేలా చూడడం కోసం జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ రోహిత్ రాజ్ ఐపీస్ ఆదేశాల మేరకు పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎస్సై శ్రావణ్ ,సీఐ తిరుపతి, వ్యవసాయ శాఖ ఏవో వెంకటరమణ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కేసు నమోదు చేయునట్లు హెచ్చరించారు. రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే పోలీస్,వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# గంజాయి విక్రయిస్తే "ఖేల్ ఖతం"

- ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్
- పాన్ షాపుల్లో సీఐ సురేష్ ఆకస్మిక తనిఖీలు
- స్టాక్ క్షుణ్ణంగా పరిశీలన
- మైనర్లకు సిగరెట్లు అమ్మితే కఠిన చర్యలు తప్పవు



**ఇల్లందు, జూన్ 23 ,ప్రభాత వార్త:** యువత భవిష్యత్తును బుడిద చేస్తూ, సమాజానికి పట్టిన మహమ్మారి గంజాయిని విక్రయిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షి ంచేది లేదని, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) తాటిపాముల సురేష్ అత్యంత తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం ఆయన తన సిబ్బందితో కలిసి ఇల్లందు పట్టణంలోని పలు పాన్ షాపులపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా షాపుల్లోని స్టాకును స్వయంగా క్షుణ్ణంగా పరిశీలించారు.

- గంజాయి నెట్‌వర్క్‌పై సీఐ సురేష్ నిఘా:

ప్రస్తుత సమాజంలో గంజాయి వినియోగం విపరీతంగా పెరిగిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి గంజాయి అక్రమంగా సరఫరా అవుతున్నట్లు తమకు సమాచారం ఉందని ప్రత్యేక నిఘా పెట్టామని స్పష్టం చేశారు. ముఖ్యంగా సిగరెట్లలో గంజాయిని నింపి సేవించే ధోరణి పెరుగుతోందని పాన్ షాపుల నిర్వాహకులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు సిగరెట్లను విక్రయించరాదని, చట్టాన్ని అతిక్రమిస్తే షాపుల లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా కఠినంగా శిక్షి స్తామని తేల్చి చెప్పారు. గంజాయి రహిత సమాజం మన అందరి బాధ్యత. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించి ఎలాంటి అనుమానం వచ్చినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతాం. సమాజ శ్రేయస్సు కోసం, యువతను వ్యసనాల బారి నుండి రక్షి ంచుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కదలాలని సీఐ పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల నిర్మూలనలో పోలీసు యంత్రాంగానికి ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ ఆకస్మిక తనిఖీలు మరియు అవగాహన కార్యక్రమంలో ఇల్లందు ఎస్ఐలు కొత్తపల్లి ఉమ, సారంగపాణిలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, యువత పెడదోవ పట్టకుండా చూడటానికి సీఐ సురేష్ తీసుకుంటున్న ఈ ముందస్తు చర్యలపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# ఫెర్టిలైజర్ దుకాణంలో పోలీసుల దాడి

- క్యూఆర్ కోడ్ గందరగోళం.. విత్తన ప్యాకెట్లు స్వాధీనం
- నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం
- రైతులు అప్రమత్తంగా ఉండాలి
- అమ్మితే లైసెన్స్ రద్దు.. క్రిమినల్ కేసులు తప్పవు : ఏడీఏ లాల్‌సింగ్

**ఇల్లందు, జూన్ 23 (ప్రభాతవార్త):**



వర్షాకాల సాగు ప్రారంభమైన వేళ రైతుల ఆశలను దెబ్బతీసే నకిలీ విత్తనాల వ్యాపారంపై అధికారులు దృష్టి సారించారు. పట్టణంలోని జగదాంబ సెంటర్ సమీపంలో ఉన్న సింగరేణి ఫెర్టిలైజర్ దుకాణంలో మంగళవారం పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పద పత్తి విత్తనాల ప్యాకెట్లు వెలుగులోకి వచ్చాయి. తనిఖీల సందర్భంగా పత్తి విత్తనాల ప్యాకెట్లపై కంపెనీ ముద్రించిన క్యూఆర్ కోడ్‌కు బదులుగా స్టిక్కర్లు అతికించి ఉండటాన్ని గుర్తించిన సీఐ తాటిపాముల సురేష్ షాపు యజమానిని ప్రశ్నించారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగా కంపెనీకి సంబంధించిన వివరాలు కనిపించకపోవడంతో అనుమానాస్పద విత్తన ప్యాకెట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగి ప్యాకెట్ల వివరాలను పరిశీలించారు. ప్రాథమికంగా అవి నకిలీ విత్తనాలని నిర్ధారణ కాలేదని, అయితే అనుమానాలు ఉన్నందున నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్ కు పంపనున్నట్లు తెలిపారు.

- రైతులకు ఉపయోగపడే ముఖ్యాంశాలు..

విత్తనాల ప్యాకెట్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను కొనుగోలు ముందు తప్పనిసరిగా స్కాన్ చేయాలి. కంపెనీ వివరాలు, బ్యాచ్ నంబర్, గడువు తేదీ సరిచూసుకోవాలి. బిల్లు లేకుండా విత్తనాలు కొనుగోలు చేయవద్దు. అనుమానాస్పద విత్తనాలపై వెంటనే వ్యవసాయ శాఖకు ఫిర్యాదు చేయాలి. పంట నష్టపోతే బిల్లు, ప్యాకెట్ ఆధారాలు రైతులకు కీలకం. ఈ సందర్భంగా ఏడీఏ లాల్‌సింగ్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగుమందులు విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్సులు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఫెర్టిలైజర్ దుకాణాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. అయితే ల్యాబ్ నివేదిక రావడానికి దాదాపు 30 రోజులు పట్టవచ్చని అధికారులు చెప్పగా, అక్కడే ఉన్న రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "విత్తనాలు వేసిన తర్వాత నెలరోజులకు నివేదిక వస్తే అప్పటివరకు రైతులు ఏం చేయాలి? పంట నష్టపోతే బాధ్యత ఎవరిది?" అంటూ ప్రశ్నించారు. విత్తనాల విక్రయాలపై ముందస్తు పర్యవేక్షణ పెంచి రైతులను మోసం చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నాణ్యతపై అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామంలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు కొత్తపల్లి ఉమ, సారంగపాణి, మండల వ్యవసాయ అధికారి సతీష్ కుమార్, పోలీసు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో విత్తనమేళ అవగాహన సదస్సు

- ఏవో అన్నపూర్ణ

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ రైతు వేదిక లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విత్తనం మేళ సదస్సు నిర్వహించారు ఈ మేళలో వరి విత్తనాలు కేఎన్ఎం 1638, కేఎన్ఎమ్ 7715, ఆర్ ఎన్ ఆర్ 15048, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్, డబ్ల్యూ జి ఎల్ 44 బి పి టి 5204, వంటి సన్న రకాలు అందుబాటులోకి ఉంచారు వ్యవసాయ శాఖ సూచించిన ఈ సన్న రకాల వరి విత్తనాలను సాగు చేసి ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందాలని పిలిపించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, ఏఈఓ లు భాగ్యశ్రీ, రెహానా, గౌస్, ప్రవీణ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



# దమ్మపేట మండలంలో నేటి నుండి 17వ విడత 'సామాజిక తనిఖీ' ప్రారంభం!

దమ్మపేట, జూన్ 23 (ప్రభాతవార్త):

దమ్మపేట మండల పరిధిలో 17వ విడత సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) నేటి నుండి ప్రారంభం కానుందని సోషల్ ఆడిట్ స్టేట్ రిసోర్స్ పర్సన్ కుమార్ తెలిపారు. ఈ విషయమై మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులతో మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం



ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధికారులు సామాజిక తనిఖీ నిర్వహణ, రికార్డుల సమర్పణపై పలు కీలక సూచనలు చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. 202526 ఆర్థిక సంవత్సరంలో మండలంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రభుత్వం పంపిణీ చేసిన పెన్షన్లు, డ్వాక్రా గ్రూపుల లావాదేవీలపై ఈ విడతలో సమగ్ర తనిఖీ ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో జరిగిన ప్రతి పనికి సంబంధించిన రికార్డులను పూర్తి స్థాయిలో ఆడిట్ బృందానికి అందజేసి, పారదర్శకంగా ఆడిట్ జరిపించాలని ఆయన ఆదేశించారు. సామాజిక తనిఖీ ముగిసే వరకు గ్రామ పంచాయతీల కార్యదర్శులు అందరూ స్థానికంగా అందుబాటులో ఉండి ఆడిట్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ సుధాకర్, రిసోర్స్ పర్సనలు, సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నాగుపల్లిలో షి టీమ్స్, భరోసా సేవలపై అవగాహన

దమ్మపేట, జూన్ 23 (ప్రభాతవార్త):

మండలం నాగుబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల రక్షణ, చట్టాలపై మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, 'మై ఛాయిస్' ఫీల్డ్ వర్కర్ ఎం. సింధు, సపోర్ట్ పర్సన్ అంబిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ సమాజంలో బాలికలు, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీమ్స్, భరోసా కేంద్రం అందిస్తున్న సేవలను వివరించారు. అలాగే మానవ అక్రమ రవాణా నివారణ చర్యలు, మై ఛాయిస్ సంస్థ ఉద్దేశాలను తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులకు పోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై ప్రాథమిక అవగాహన కల్పించారు. ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లను అతిగా వాడటం వల్ల కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యుక్తవయస్సులో వచ్చే రకరకాల ఆకర్షణల వల్ల ఎలాంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయో ఉదాహరణలతో పేర్కొన్నారు. విద్యార్థులు వీటన్నింటికీ దూరంగా ఉంటూ.. కేవలం చదువుపైనే శ్రద్ధ పెట్టాలని, భవిష్యత్ లక్ష్యాల సాధనలో విద్య ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా తక్షణమే తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ సాగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 19 షాపులకు లాటరీ ద్వారా స్థలం కేటాయింపు

దమ్మపేట, జూన్ 23 (ప్రభాతవార్త):

దమ్మపేట గ్రామ పంచాయతీకి చెందిన పంచాయతీ స్థలంలో షాపులు పెట్టుకునేందుకు 19 షాపులకు లాటరీ ద్వారా స్థలం కేటాయించారు. ప్రధాన రహదారి డ్రైన్లు పై వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులకు



పంచాయతీ పాలకవర్గం ప్రాధాన్యత ఇస్తూ మంగళవారం దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో అర్హత గల పేర్లను చదివి అద్దె వివరాలు తెలియచేయగా అద్దె అధిక మొత్తం అనే అభ్యంతరం తో స్పందించిన పాలకవర్గం అప్పటికప్పుడు గ్రామస్తుల సూచనల మేరకు ప్రతీ షాప్ పై రూ.1000/ తగ్గించారు. తదనంతరం అందరి సమక్షంలో లాటరీ తీసి షాపు స్థలాలను కేటాయించారు. కార్యదర్శి బండి అనంత్ కుమార్ మాట్లాడుతూ డిపాజిట్ నిమిత్తం షాప్ కి ఐదు వేలు చొప్పున పంచాయతీకి చెల్లించాలి అని. మొదటి నెల షాప్ అద్దె మినహాయింపు ఉంటుంది అని, పంచాయతీ తరఫున ప్రతీ షాప్ కి కరెంట్ కనెక్షన్ వచ్చేలా చేసి, ఇట్టి వాణిజ్య సముదాయంకి మంచి నీటి పంపు వసతి కల్పిస్తాం అన్నారు. ఇట్టి షాప్ నిర్మాణాల వలన ఒకరికి ఒకరు ఇబ్బంది పడకుండా బేస్మెంట్ కూడా ఒకే లెవెల్ లో కట్టుకోవాలి అని, ఇట్టి షాపు లలో మద్యం, మాంసం, పేలుడు పదార్థాల నిల్వలు నిర్వహించే వారికి అనుమతి లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఆర్ఎస్డబ్ల్యూ పాఠశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం

దమ్మపేట, జూన్ 23 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని మందలపల్లి ఏపీఆర్ఎస్డబ్ల్యూ పాఠశాలలో మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ బొమ్మిడి భవాని ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ, విద్యార్థులకు ప్రేరణ మరియు వ్యక్తిత్వ వికాసంపై



ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మిడి భవాని మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువుకొని సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదగాలని సూచించారు. అశ్వారావుపేట సీఐ మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు విద్యార్థులకు న్యాయ అవగాహన, మంచి అలవాట్లు మరియు భవిష్యత్తు లక్ష్యాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్, కార్యదర్శి లక్కినేని, న్యాయవాదులు గొల్ల భవాని కృష్ణ యాదవ్, సంధ్యారాణి, ఉదయ్ నల్లపు, అరుణ, కోర్టు సిబ్బంది రాజకుమార్, కోర్టు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్య సంరక్షణ డాక్టర్ శ్రీదేవి

కామేపల్లి, జూన్ 23 (ప్రభాతవార్త :

ఆరోగ్య సంరక్షణకు పరిసరాల పరిశుభ్రను ప్రతి ఒక్కరూ పాటించటం తప్పనిసరి అని డాక్టర్ శ్రీదేవి అన్నారు.కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో పాల్గొన్న వారికి వైద్యులు, సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఆరోగ్యపరమైన అంశాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించారు.వర్ష కాలంలో కీటకాల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు,కలుషితం అయిన నీటి ద్వారా వచ్చే వ్యాధులను ముందస్తుగా ఎలా నివారించాలో ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, హెచ్ ఇ వో కె.వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ నరేందర్, వైద్య సిబ్బంది సోనీ, హేమలత, శ్రీనివాస్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






# గాయత్రి ఆశ్రమం వార్షికోత్సవ వేడుకలు

దమ్మపేట రూరల్ జూలై 23 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి ఆశ్రమం 25 వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆశ్రమ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారికి తెల్లవారుజాము



5 గంటలకు కభిషేకము, ధూప్ హారతి, సహస్రనామ కుంకుమార్చన, శ్రీ కుండి గాయత్రి యజ్ఞం గురూజీ అమ్మ దంపతులు భక్తులతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం, దమ్మపేట హనుమాన్ భక్తులు చాలీసా పారాయణం చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు గాయత్రి అమ్మవారి 25వ వార్షికోత్సవ వేడుకలను అమ్మవారి జయంతి సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, సంస్కృతిక కార్యక్రమాలు, అన్న అమృత సేవ ఉంటుందని గురూజీ తెలియజేశారు. లోక కళ్యాణము కొరకు చేసే ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని తెలియజేశారు.

# రావు ఇంట హరీష్ రావు తేనేటి విందు

దమ్మపేట రూరల్ జూన్ 23 (ప్రభాత వార్త :

దమ్మపేట మాజీ సొసైటీ చైర్మన్, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రావు జోగేశ్వరరావు ఇంట మాజీ మంత్రి హరీష్ రావు తన సహచరులతో కలిసి తేనేటి విందును



ఆరగించారు. మంగళవారం అశ్వారావుపేటలోని సభ్యత నమోద కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు కొత్తగూడెం వెళ్లే మార్గంలో దమ్మపేటలోని రావు జోగేశ్వరరావు ఇంటిని సందర్శించారు. రావు జోగేశ్వరరావు ఏర్పాటుచేసిన తేనేటి విందును ఆరగించారు. రావు జోగేశ్వరరావును ప్రస్తుత రాజకీయ పరిస్థితులను, మండలంలోని పామాయిల్ సాగు, రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కొత్తగూడెంలోని కార్యక్రమానికి ఆయన బయలుదేరి వెళ్లారు. మాజీమంత్రి హరీష్ రావు తో పాటు, మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు ముద్దిరాజు రవిచంద్ర, రేగ కాంతారావు, ఎమ్మెల్సీలు తాత మధుసూదన్, తక్కెళ్ళపల్లి రవిచంద్రర్, రాకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, సోయం వీరభద్రం, యార్లగడ్డ బాబు, శ్రీను, పాకనాటి శ్రీను,పానుగంటి చిట్టిబాబు, వాసు, విష్ణు, ప్రసాదు, నరేంద్ర, రవి,కునిన రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.




## చెరుకుపల్లి పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి...

**- పోడు సాగుదారులపై దాడులు ఆపాలి...**

**- జిల్లా కలెక్టర్‌ను కలిసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు...**

**సత్తుపల్లి జూన్ 23 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలో గత 40 సంవత్సరాలుగా పోడు భూములు సాగు చేసుకుంటున్నా పోడు సాగుదారులకు పట్టాలి వ్వాలని గిరిజనులపై దాడులకు పాల్పడుతున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో గిరిజనులు ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ను మంగళవారం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగాదండుఆదినారాయణ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములు ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంతో భూములు



లాక్కొని గిరిజనులపై అక్రమ కేసులు పెడుతున్నారని కలెక్టర్కు వివరించారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనలను ఆదుకోవాలని గిరిజనుల పట్ల అసభ్యంగా మాట్లాడుతున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రి మాటలను సైతం లెక్కచేయకుండా గిరిజనలను వేధిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని దండు వివరించారు. ఈ కార్యక్రమంలో తాటి కుమారి, తాటి రాధా, గడ్డం తిరుపతమ్మ, తాటి భద్రమ్మ, పోతురాజు, రాణి వెంకటలక్ష్మి కృ, రజిని సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గపాడు మెగా ఫుడ్ పార్కుపై వాస్తవాలు వెల్లడించాలి....

**- జాతీయ బిజేపీ నేత డాక్టర్ పొంగులేటి డిమాండ్...**

**సత్తుపల్లి జూన్ 23 ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడు మెగా ఫుడ్ పార్కుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ( టీజీఐ ఐసీ )వెల్లడించిన వివరాలు అస్పష్టంగా ఉన్నాయని, ఈ ప్రాజెక్టుపై ప్రజలకు, రైతులకు, యువతకు ఉన్నసందేహాలను నివృత్తి చేయడంలో సంస్థ విఫలమైందని జాతీయ బిజెపి నాయకులు తమిళనాడు కర్ణాటక సహఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన పత్రికలకు విడుదల చేస్తూ ఇది రాజకీయ అంశం కాదని, జిల్లాభవిష్యత్తుకుసంబంధించిన బాధ్యతాయుతమైన అంశమనిఆయనపేర్కొన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన కీలక గణాంకాలు వాస్తవాలు ప్రాజెక్టు పురోగతి 2008లో ప్రకటించిన ఈ ప్రాజెక్టుకు 2016 ఫిబ్రవరి 5న కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎం ఓ ఎఫ్ పిఐ)ఆమోదంతెలిపిందన్నారు. ఆర్థిక వివరాలు మొత్తం ప్రాజెక్టు వ్యయం ..109.59 కోట్లు, కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన గ్రాంట్ ..49.79 కోట్లు కాగా, అందులో విడుదల చేసిన నిధులు ..28.49 కోట్లు, 2017 లోక్‌సభ అన్‌స్టార్డ్ ప్రశ్న నం. 3662 ప్రకారం, కేంద్రం ఈ ప్రాజెక్టుకు ..50 కోట్ల గ్రాంట్ మంజూరు చేసినట్లు స్పష్టమైందిని, ఉపాధి గణాంకాలు 2026 నాటి పార్లమెంట్ రికార్డుల ప్రకారం (లోక్‌సభ ప్రశ్న నం. 98, రాజ్యసభ ప్రశ్న నం. 3898), ప్రకారం ఈ ఫుడ్ పార్కు ద్వారా కల్పించిన ఉపాధి సంఖ్య సున్నా (0)గా నమోదైంది. పెట్టుబడుల ప్రకటన2025 డిసెంబర్‌లో జరిగిన సమీక్షాసమావేశంలో, ఖీదిపక్ నెక్స్ జెన్ ఆక్వా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ఖి సంస్థ ..615 కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి టీజీఐఐసీ కింది వివరాలు వెల్లడించాల్సి ఉందని డాక్టర్ రెడ్డి డిమాండ్ చేశారు. సంస్థ స్థాపన, భూమి కేటాయింపు ధర నిర్ణయం ఎప్పుడుజరిగింది,ఇప్పటివరకు ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయి ఎంతమంది రైతులకు లబ్ది చేకూరింది, కేంద్ర నిధులు, విడుదలైన నిధులు, రాష్ట్ర వాటాకు సంబంధించిన పూర్తి వివరాలు ఏమిటి, అని ఆయ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ప్రాజెక్టు ప్రస్తుత స్థితిగతులపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఈ అంశంపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి కోరారు.

## రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు...

**- విత్తన మేళలో ఏఎంసీ చైర్మన్: దోమ...**

**సత్తుపల్లి జూన్ 23 ప్రభాతవార్త:**

రానున్న వ్యవసాయ సీజన్ దృష్ట్యా రైతులకు మేలైన విత్తనాలు అందించటమే ధ్యేయంగా ప్రభుత్వం ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. శాసన సభ్యులు డా మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కొత్తూరు రైతు వేదికలో మంగళవారం జరిగిన విత్తన మేళా కార్యక్రమంలో చైర్మన్ దోమ ఆనంద్ పాల్గొని పై విధంగా అన్నారు.ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకువస్తూ నానో డిఏపి ,నానో యూరియా ఒక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది.ప్రస్తుత యూరియా కొరతను నివారించడానికి రైతులకు నాణ్యమైన విత్తనాలను అతి తక్కువ ధరలకు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చైర్మన్ అన్నారు.ఈ



కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చల్లగుళ్ల కృష్ణయ్య ,కొత్తూరు సర్పంచ్,ఉప సర్పంచ్, అయినంపూడి శ్రీనివాసరావు, రామ్మోహన్ రెడ్డి, ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు .

## సత్తుపల్లిలో మాజీ మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం...

**సత్తుపల్లి జూన్ 23 ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కు సత్తుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పాడి మహేష్, ఆ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అశ్వరావుపేట పర్యటనలో భాగంగా వెళుతున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కు మార్గ మధ్యలో మంగళవారం సత్తుపల్లిలో ఆయనకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీర ఆధ్వర్యంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆ పార్టీ నాయకులుఎస్కె రఫీ, కోటగిరి సుధాకర్, వల్లభనేని పవన్, షేక్ పాంద్



పాషా, అమరవారపు కృష్ణారావు, అనిల్ ,రఘు, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## సింగరేణిలో బొగ్గు మాయమైంది అన్న ఆరోపణలో వాస్తవం లేదు...

**- సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు...**

**సత్తుపల్లి జూన్ 23 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా ఉన్న సింగరేణి బొగ్గు గనులలలో ఉత్పత్తి అయ్యే బొగ్గు మాయమైందనే ఇటీవల వస్తున్నఆరోపణలలో వాస్తవం లేదని సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సత్తుపల్లి ఏరియా జిఎం కార్యాలయంలో మంగళవారం జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూఇటీవల సంస్థపై వస్తున్న బొగ్గు మాయమైందనే ఆరోపణలను పూర్తిగా వాస్తవ దూరం అని కొట్టిపారేశారు. సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో 85 శాతం రైల్వే ద్వారా, 15 శాతం రోడ్డు మార్గం ద్వారా సరఫరా అవుతుండగా, ప్రతి దశలోనూ అత్యంత పటిష్టమైన డిజిటల్ పర్యవేక్షణ అమల్లో ఉందని స్పష్టం చేశారు. రోడ్డు రవాణాలో ఎస్ఏపిఆధారిత కేటాయింపులు, ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్ బరువు నమోదు, కంప్యూటర్ జనరేటెడ్ వేబిల్స్, జిపిఎస్/జిపిఆర్ఎస్, జియోఫెన్సింగ్ సాంకేతికత ద్వారా వాహనాల కదలికలను రియల్ టైమ్‌లో నిఘా ఉంచుతున్నామని వివరించారు. వీటికి తోడు గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు, గేట్ల వద్ద ఆర్ఎఫ్ ఐ డి ,బూమ్ బ్యారియర్లు, 24 గంటలు పనిచేసే సీసీటీవీ




కెమెరాలు, కోల్ నెట్ , డిజిటల్ వ్యవస్థ ద్వారా లోడింగ్అన్లోడింగ్ బరువులను సరిపోల్చుతూ పారదర్శకతనుకాపాడుతున్నామని, రైలు రవాణా కూడా పూర్తిగా ఎస్ ఏ పి ఆధారంగాపర్యవేక్షించబడుతుందని డైరెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో చెక్‌పోస్టులు, హోలోగ్రామ్ చలానాలు, సింగరేణి సెక్యూరిటీ గస్తీ ఫ్లయింగ్ స్క్వాడ్ల ఆకస్మిక తనిఖీల వంటి బహుళస్థాయి రక్షణ వ్యవస్థలు ఉన్నందున, ప్రతి టన్ను బొగ్గుఅత్యాధునిక సాంకేతికత భద్రతా నిఘాలోనే రవాణా అవుతుందని డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. బొగ్గు చోరీ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని యాజమాన్యం అధికారికంగా స్పష్టం చేసింది. సమావేశంలో ఎస్.ఓ2 జిఎం బొల్లం శ్రీనివాస్, జెవిఆర్, కిష్టారం,ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ, ప్రాజెక్టు ఇంజనీర్ సోమశేఖర్, సివిల్ ఎస్ఈ రవికుమార్, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, వెల్ఫేర్ అధికారులు శ్రీనివాస్, కావ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**కల్లూరు, జూన్ 23, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ కప్పల బంధం రోడ్డులో గల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 84 మంది విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ దాతల సహకారంతో ఒక్కొక్క విద్యార్థికి ఐదు నోట్ బుక్స్ చొప్పున 420 నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ నివేదిత విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. పాఠశాల హెచ్ఎం వి. రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్ఫూర్తి ఫౌండేషన్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉబ్బన బాబూరావు, జల్ది రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, ఉబ్బన వేణుబాబు, ,దామాల దయాకర్ రావు, మలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఎస్సై వెంకటేష్

**పెనుబల్లి, ప్రభాతవార్త:** యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వ్యక్తి గత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వియం బంజర్ ఎస్సై వెంకటేష్ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వియం బంజర్ పోలీస్ ల ఆధ్వర్యంలో కుప్పెనకుంట్ల లోని టిజిఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ / జేసీ లో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు ఇతరులను కూడా అప్ర మత్తం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు కట్టుబడి ఉన్నారని, మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభ రిణామాలపై విద్యార్థులు, ప్రజలకు కూడా విస్తృతంగా అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.



## మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడుగా రాయపూడి రామారావు ఏకగ్రీవంగా ఎన్నిక

**నేలకొండపల్లి, జూన్ 23 (ప్రభాతవార్త):**

నేలకొండపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడుగా రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మంగళవారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందుమండల సర్పంచ్ ల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల సర్పంచ్ ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచ్ ల సంఘం ప్రధాన కార్యదర్శిగా దుద్దేల పవన్ (రామచంద్రాపురం), ఉపాధ్యక్షులుగా గరిడేపల్లి సుజాత (సుర్దేపల్లి), ధీరావత్ అశోకరాణి (మంగాపురం తండా), కార్యదర్శులు గా రావెళ్ల జ్యోతి (గువ్వల గూడెం), బోయిన వేణు (రాయగూడెం), కుక్కల నరేష్ (పైనంపల్లి), కోశాధికారిగా తేజావత్ శివాజీ (అజయ్ తండా), కార్యవర్గ సభ్యులుగా వద్దే విశాల (ఆరెగూడెం), పొట్ట లక్ష్మి (అమ్మగూడెం), బొడ్డు రాంబాబు (అనాసాగరం), గుండపనేని లక్ష్మణరావు (భైరవునిపల్లి) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల సర్పంచ్ ల సంఘం నూతన అధ్యక్షుడు రాయపూడి రామారావు మాట్లాడుతూ తన మీద ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, ఆరేకట్ల గురవయ్య, నంబూరి రామారావు, మైసా శంకర్, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలాపురంలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన సర్పంచ్ ప్రవీణ్

**నేలకొండపల్లి, జూన్ 23 (ప్రభాతవార్త) :**

తిరుమలాపురం గ్రామం నందు మంగళవారం ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఆ గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామంలో



నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వలన గ్రామంలో లోవోల్టేజీ సమస్య తీరనున్నదన్నారు. ప్రజలు విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీలో అన్ని వార్డులలో విద్యుత్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం కొరకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ ఉపసర్పంచ్ వీరబాబు, వార్డు సభ్యులు లక్ష్మి, మ్రతీరవతమ్మ, విజయబాయి, రమాదేవి, కిషన్, శాంత, రవి, సునీత, నేలకొండపల్లి విద్యుత్ ఏఈ రవి, విద్యుత్ సిబ్బంది సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడుగా రాయపూడి రామారావు ఎన్నిక పట్ల ఆర్యవైశ్య సంఘం నేతల హర్షం

**నేలకొండపల్లి, జూన్ 23 (ప్రభాతవార్త):**

నేలకొండపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడుగా ఆర్యవైశ్య సంఘంకు చెందిన రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు ఎన్నిక కావడం పట్ల పలువురు ఆర్యవైశ్య సంఘాల నేతలు హర్షం ప్రకటించారు. హర్షం ప్రకటించిన వారిలో నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగుబండి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి, వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్రహ్మణ్యం , మాజీ వర్తక సంఘం అధ్యక్షులు యర్రా నాగేశ్వరరావులు

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

**బిజెపి పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్‌వెల్లడి**

**నేలకొండపల్లి, జూన్ 23 (ప్రభాతవార్త):**

డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయమని బిజెపి పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్‌వెల్లడించారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ను పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి లోని బిజెపి కార్యాలయం నందు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటంకుబిజెపి పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో నున్నా రవికుమార్ మాట్లాడుతూఅఖండ భారత్ ఆశయ సాధనతోనే డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కి ఘనమైన నివాళులు అర్పించినట్లని చెప్పారు. దేశ ఐక్యత, అఖండత కోసం శ్యాంప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు. దేశంలో కాశ్మీర్ పూర్తి విలీనం కోసం శ్యాం ప్రసాద్ ముఖర్జీ పోరాడి ప్రాణాలర్పించారని ఆయన గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలో రానున్నదని తద్వారా డాక్టర్ శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలైన అఖండ భారత్ నిర్మాణ దిశగా మనమంతా పనిచేయాలని ఆయన చెప్పారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన, దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం పోలింగ్ బూత్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు, బిజెపి పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, మండల బిజెపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, మల్లెబోయిన గోవిందరావు, పురాణం దివాకర్, కట్ల అప్పారావు, పిట్టల సూరిబాబు, మూడు శీను, చెరుకుపల్లి వెంకట్, మురళి, వీరబాబు పాల్గొన్నారు.

## వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఘనంగా విత్తన మేళా

**కూసుమంచి, జూన్ 23 (ప్రభాతవార్త ) :**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని రైతు వేదికలలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచే లక్ష్యంతో విత్తన మేళాను మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు మండల ఏఓ రామడుగు వాణి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సూచించిన సన్నవడ్లయినటువంటి బీపీటీ 5204,హెచ్ ఎం టీ సోనా , కే ఎన్ ఎం 1638 , కే ఎన్ ఎం 7715 వంటి విత్తనాలను ప్రదర్శించి రైతులకు వాటి ప్రత్యేకతలు, సాగు విధానాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా అపరాల పంటలకు సంబంధించిన పెసర, కంది విత్తనాలను కూడా రైతులకు విత్తన మేళాలో అందుబాటులో ఉంచడం జరిగింది. రైతులు తమ భూసార పరిస్థితులకు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సరైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు అధిక దిగుబడులు, మెరుగైన నాణ్యత కలిగిన పంటల ఉత్పత్తి కోసం ఉత్తమ రకాల విత్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. రైతులు ధృవీకరించబడిన విత్తనాలను మాత్రమే వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఆమె సూచించారు. అలాగే పెసర, కంది వంటి అపరాల పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా భూసారాన్ని మెరుగుపరచడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచుకోవచ్చని వివరించారు. ఈ విత్తన మేళాకు రైతులు అధిక సంఖ్యలో హాజరై వివిధ రకాల విత్తనాలపై ఆసక్తి కనబరిచి కొనుగోలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.






## యూరియా కోసం బుకింగ్ తప్పని సరి

**నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ తీగ రమణయ్య వెల్లడి**

**నేలకొండపల్లి, జూన్ 23 (ప్రభాతవార్త) :**



యూరియా కోసం ప్రతీ రైతు యాప్ లో బుకింగ్ చేయటం తప్పని సరి అని నేలకొండపల్లి పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆ సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా తీగ రమణయ్య మాట్లాడుతూ రైతులు యూరియా బుకింగ్ అనంతరం రూ.266 లకే పొందగలరని తెలిపారు. ఎమ్మార్పీ కి మించి ఒక్క రూపాయి కూడ ఇవ్వవద్దని చెప్పారు. రైతులు ప్రవేట్ లో అధిక ధరలు వెచ్చించి కొనుగోలు చేయవద్దని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందించే యూరియాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు కనకబండి కనకరాజు, సొసైటీ సీఈవో ఖమ్మం వెంకటేశ్వర్లు, సిబ్బంది కనపర్తి నాగేందర్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాము

**వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్**

**వైరా టౌన్ జూన్ 23 (ప్రభాతవార్త)**

వైరా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రావుల మురళి రజిని ఆధ్వర్యంలో, నిర్వహించనున్న టీ స్టాల్ ను వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం సంతోష్ మాట్లాడుతూ చిరు వ్యాపారుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత నిస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. నాణ్యత కలిగిన పదార్థాలను వినియోగించి రుచికరమైన టీ ని అందించి ప్రజల ఆదర అభిమానాలతో వ్యాపార అభివృద్ధి సాధించాలని ఆకాంక్షి స్తూ యాజమాన్యానికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలూరు సైదులు, గుత్తికొండ ఎర్ర బాబు, దేవిడ్ రాజు, మేకల రవి తదితరులు పాల్గొన్నారు.



# 99 రోజుల ప్రజాపాలన

- ప్రగతి నివేదిక కార్యక్రమ విజయాలను కేస్ స్టడీలుగా నమోదు చేయాలి
- జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి
- ప్రతి శాఖ విజయాలు, ఉత్తమ పద్ధతులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వివరాలతో సమగ్ర నివేదికలు రూపొందించాలి

**ఖమ్మం, జూన్ 23, ప్రభాతవార్త:** 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో సాధించిన విజయాలను కేస్ స్టడీల రూపంలో నమోదు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి, గనుల శాఖ ప్రత్యేక కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్షించారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి, జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమం విజయగాథలను గుర్తించి నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి శాఖ తమ విజయాలు, సాధించిన ఫలితాలు, ఉత్తమ పద్ధతులు, ప్రజలకు కలిగిన ప్రయోజనాలను సంక్షిప్తంగా పొందుపరుస్తూ నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి శాఖ నివేదికలో స్పష్టమైన వివరాలు ఉండాలని, ఇతర జిల్లాల్లో అమలు చేయదగిన ఉత్తమ పద్ధతులను ప్రత్యేకంగా పేర్కోవాలని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, వాటి ప్రస్తుత స్థితి, పరిష్కార వివరాలను కూడా నివేదికల్లో పొందుపరచాలని సూచించారు. పాలేరు నియోజక వర్గంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, పరిష్కరించిన సమస్యలు, పెండింగ్ దరఖాస్తుల వివరాలతో ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, బ్లాక్ స్పాట్‌ల సవరణ చర్యల వల్లమరణాల సంఖ్యలో వచ్చిన తగ్గుదలను గత ఏడాది గణాంకాలతో పోల్చి చూపించాలని, ప్రమాదాల తగ్గుదల స్పష్టంగా ప్రతిబింబించేలా నివేదికలు రూపొందించాలని సూచించారు. జిల్లాలోని గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండకూడదని, నిరుపేదలు, అనాథలు, ఒంటరి తల్లిదండ్రుల పిల్లలకు ప్రాధాన్యతనిస్తూ ఖాళీ సీట్లను భర్తీ చేయాలని సూచించారు. మంచి విద్య పిల్లలకు జీవితాంతం ఉపయోగపడే గొప్ప బహుమతి అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు టీజీఎండీసీ, మన ఇసుక వాహనం ద్వారా ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని, ఖమ్మంజిల్లాలో ఇసుక సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రతి నియోజక వర్గంలో నాణ్యమైన ఇసుక బజార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక కేటాయింపులు కూడా టీజీఎండీసీ ద్వారా జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశానికి అన్ని శాఖలు తమ అవసరమైన ఇసుక ప్రతిపాదనలు పంపాలని సూచించారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై రూపొందించే బుక్‌లెట్‌లో ప్రతి శాఖ విజయ గాథలు, ఉత్తమ కేస్ స్టడీలు, థీమ్ వారీగా ఎంపిక చేసిన ఉత్తమ ఫోటోలను పొందుపరచాలని సూచించారు.




బుక్‌లెట్ పరిమాణం కంటే నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో బుక్‌లెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమంలో ప్రారంభమైన పనులకు సంబంధించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను కూడా బుక్‌లెట్‌లో చేర్చాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యాచరణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అధికారులు ఇప్పటివరకు అద్భుతంగా పనిచేశారని అభినందించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు నిర్వహించిన పరిశుభ్రత, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమంలో 11,326 ఫైళ్లను పరిష్కరించామని తెలిపారు. జిల్లాలోని 571 గ్రామాలు, 177 పట్టణ వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మాతృ మరణాల రేటును సున్నాకు తీసుకురావాలనే లక్ష్యంతో తల్లి ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. "ప్రతి ప్రసవం సురక్షితం" కార్యక్రమం ద్వారా హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ తో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా ప్రత్యేక శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాలు, రోడ్డు భద్రత చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. బాలల భద్రత వారోత్సవాలు నిర్వహించి అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. 53 మంది అనాథ పిల్లలకు ఆధార్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, ఆరోగ్యశ్రీ కార్డులు అందించినట్లు తెలిపారు. జిల్లాలో నిర్వహించిన జాబ్‌మేళా ద్వారా 610 మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. వ్యవసాయ వారోత్సవాలు నిర్వహించి రైతు భరోసా, నానో యూరియా వినియోగం, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, పంట అవశేషాల దహనం నివారణ, వ్యవసాయ యాంత్రీకరణ, ఆయిల్ పామ్ సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నేల ఆరోగ్య నిర్వహణపై విస్తృత అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే విద్యా వారోత్సవాలు, యువజన, క్రీడా వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాన్ని... సక్రము చేస్తున్నా.. ఓ అధికారి..?

- మౌనం.."మత్తుకు" నిదర్శనమా...
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు...?
- కాసులకు కక్కుర్తి పడినట్లు ఆరోపణలు...?
- కనీసం తొంగి చూడని సంబంధిత అధికారి....
- అనుమతులు లేని దానికి అడ్మిషన్లు ఎలా...
- చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నత అధికారులు....

**చింతకాని ప్రభాతవార్త జూన్ 23 :**





వడ్డించే వాడు మనవాడైతే చివరి బంతిలో కూర్చుంటే నేమి కావాల్సినంత వస్తుంది...అదే తరహాలో దండించి, శిక్షించే వారే జేబులో ఉంటే ...ఇంకేముంది ఎంతటి అక్రమము చేసినగాని అది వారికి సక్రమంగానే ఉంటుందనే నానుడి వాదన చందంగా ప్రైవేట్ యాజమాన్యాలు నిబంధనలు పాతర పెట్టి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమార్గంలో ఏకంగా మండల కేంద్రంలో పాఠశాలను నడిపిస్తున్నగాని సక్రమంగా అన్ని ఉన్నాయనే రీతిలో విద్యాశాఖ అధికారులు మౌనం మత్తుకు నిదర్శనముగా వ్యవహరిస్తున్న తీరుపై ప్రభాతవార్త వాస్తవిక కథనం..వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రమైన బోనకల్లు లో సర్వేనెంబర్ 140/ఏ,141/ఇ ఉన్న 10043 చదరపు గజాల ఖాళీ స్థలం లో రెండంతస్తుల ఫైన్ హైస్కూల్ భవనాన్ని నిర్మించారు కానీ ఈ పాఠశాల యొక్క అనుమతులు 202526 విద్యా సంవత్సరం తో ముగిసిన సంగతి తెలిసిందే అనుమతులు లేనప్పటికీ ప్రస్తుతం 2026 27 విద్యా సంవత్సరమునకు కూడా ఈ పాఠశాలలో యాజమాన్యం మాత్రం యమదర్జాగా అడ్మిషన్లు ఇచ్చి ఎటువంటి ఆదురు బెదురు లేకుండావిద్యార్థులను చేర్పించుకొని పాఠశాలను అక్రమా మార్గంలో నడిపిస్తున్నారా వాస్తవానికి ఈ పాఠశాల లో ఎటువంటి విద్య కార్యకలాపాలను నిర్వహించకూడదని సత్తుపల్లి అదనపు జిల్లా కోర్టులో ఓ.ఎస్ నెంబర్ 5/2026 దాఖలు చేసిన సందర్భాలు కూడా లేక పోలేదు అంతే కాకుండా ఫైన్ హై స్కూల్ యాజమాన్యానికి లీజ్ రిజిస్ట్రేషన్




ఒప్పందం కూడా లేకపోవడంతో పూర్తి స్థాయిలో ఇట్టి స్కూలుకు అనుమతులు లేకుండా పోయాయి ..అనుమతులు లేకపోయినాప్పటికి విద్య హక్కు చట్టాలను, నిబంధనలను తుంగలో తొక్కి విద్యాశాఖ అధికారుల కన్ను సన్నల్లోనే పాఠశాల నిర్వహణ మొత్తం జరుగుతుందని పలు అనుమానాలకు తావిస్తోంది ఒకపక్క లీజ్ డాక్యుమెంట్ రద్దయిందని పైన్ హైస్కూల్ కు ఎటువంటి ఆధారిత అనుమతులు లేవని స్పష్టంగా కళ్లకు కొట్టినట్లు కనిపిస్తున్నప్పటికీ అధికారులకు మాత్రం చలనం లేకుండా పోయిందని పలువురు ఆరోపిస్తున్నారు ఈ పాఠశాల రెండంతస్తుల భవనము కావడంతో ఏదైనా విపత్తు జరిగిన గాని సేఫ్టీ ఫైర్ లేకుండా ఉండటం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు పూర్తిస్థాయిలో అన్ని రకాల అనుమతులు ఉంటేనే పాఠశాల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి కానీ ఆలాంటిది ఏం జరగకుండానే అనుమతులు లేకపోయినా అధికారులు మామూళ్ళ మత్తులో జోగుతున్నారేమోనని పలు అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి ఇంత జరుగుతున్న గాని కనీసం అధికారులు అటువైపు తొంగి కూడా చూడకపోవడంతో పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు అంతేందుకు మండల విద్యాశాఖ కార్యాలయానికి అతి సమీపంలో ఉన్న పైన్ హై స్కూల్ అక్రమ వ్యవహారం ఆ అధికారులకు చీమకుట్టినంత కూడా లేకపోవడని బట్టి చూస్తే వీరి సహాయ సహకారుల ప్రవేట్ యాజమాన్యాలకు ఏ స్థాయిలో ఉన్నాయోఅర్థమవుతుంది ఈ తరహాలో ఈ యాజమాన్యం బరితెగించి అక్రమార్గంలో స్కూల్ నడిపిస్తుంటే అడ్మిషన్ల రూపంలో పాఠశాలలో చేర్పించిన పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగలుతుందని కనీసం అకాడమిక్ సంవత్సరం మధ్యలోనే నిలిపివేయాల్సి వస్తుందేమోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనల పాతర పెట్టి అక్రమార్గంలో స్కూల్ నిర్వహిస్తున్న ప్రైవేటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు ...

# బాధ్యతలు చేపట్టిన ఎస్హెచ్ఓ

**లక్ష్మీదేవిపల్లి , జూన్ 23 ప్రభాతవార్త:**




లక్ష్మీదేవి పల్లి ఇంచార్జ్ ఎస్ హెచ్ ఓ గా అదే పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న కే.అఖిల కు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు మంగళవారం ఆమె అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఎస్హెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్న రమణారెడ్డిని బదిలీ చేయడంతో ఆయన స్థానంలో అఖిలకు అదనపు బాధ్యతలను అప్పగించిన విషయం తెలిసిందే.

# విష సర్పాలతో జరా భద్రం...

- ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్....

**కొత్తగూడెం టౌన్, జూన్ 23 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీ జిల్లాలో వర్షాలు కురిసిన వేళ జనావాసాల్లో పాములు అధికంగా తిరుగుతాయని ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ తెలిపారు, గత రెండు రోజుల్లోనే 7హిల్స్ ఏరియా, ప్యూన్ బస్తీ, రామవరం, బాబుక్యాంప్, బర్మా క్యాంప్, పాల్వంచ ప్రాంతాల్లో 6 విష సర్పాలు 3 విష రహిత సర్పాలు బంధించి అడవి లో వదిలినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రత్యేకించి వర్షాకాలంలో సర్పాలకు ఆహారం, సంతానం కోసం ఎక్కువగా బయటికి వస్తాయి. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉండాలని పాములకు మరుగు లేకుండా పనికిరాని వస్తువులు తొలగించాలని, రాత్రులు వెలుగు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. వ్యవసాయ పనులకు వెళ్లేవారు కాళ్లకు గమ్ షూస్ ధరించటం, రాత్రుళ్ళు టార్చ్ లైట్ తో వెళ్లడం మంచిదని సూచించారు. అవకాశం ఉంటే పాము ను ఫోటో తీయడం లేదా పాము పై మచ్చలు చెప్పడం వల్ల వెంటనే అప్రమత్తం చేయడానికి వీలు ఉంటుంది అని తెలిపారు.

## పెళ్లిలకు శుభ ముహూర్తాలు..

## మోగుతున్న పెళ్లి బాజాలు.

### నూతన వధూవరులకు సంతోషం.

### తల్లిదండ్రులకు ఖర్చుల మోత.గృహప్రవేశం..

### కొత్త వ్యాపారాలు..అత్యంత శ్రేష్టమైనది.

*ఏన్కూరు,జూన్ 23, ప్రభాతవార్త :*

ప్రతి ఒక్కరి జీవితంలో పెళ్లి చాలా ముఖ్యమైనది.వివాహ బంధంతో ఒకటై ఇద్దరు వ్యక్తులు జంటగా జీవనం సాగి స్తారు.పెళ్లితో రెండు కుటుంబాల మధ్య బంధం ఏర్పడుతుంది.జీవిత పయనంలో రెండు కుటుంబాలు కలిసి ఆనం దంగా గడుపుతుంటారు.పెళ్లంటే ఇద్దరు వ్యక్తులు..రెండు కుటుంబాలకు సంబంధించి ముఖ్యమైన అంశం.కాబట్టి హిందు మతంలో చాలా ప్రాధాన్యత ఇస్తారు.అందుకే పెళ్లి చేయాలంటే..పెద్దలు మంచి రోజులు ఎప్పుడుఉన్నాయో అని వేచి చూస్తారు.పెళ్లి చేసే ముందు ఎన్నో జాగ్రత్త తీసుకుంటూ..వేద పండితులను కలిసి మంచి ముహూర్తాలు తీసుకుంటారు.జూన్ జేష్ఠ మాసంలో నిలిచిపోయిన శుభకార్యాలకు బ్రేక్ పడింది.జులై 12 వరకు వరుసగా అత్యంత బలమైన ముహూర్తాలు ఉన్నాయని ప్రముఖ వేద పండితులు స్పష్టం చేస్తున్నారు.విరామం తర్వాత వస్తున్న ముహూర్తాలు కావడంతో ప్రతి రోజు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.వేద పండితుల పంచాంగ గణనం ప్రకారం..జూన్ 22 వ తేదీనుండి 28వ తేదీ వరకు వరుసగా కళ్యాణ ఘడియలు ఉన్నాయి.అలాగే జూలై..1,6,9,10, 11, తేదీలలో వివాహాలు నిశ్చయించుకోవడానికి లగ్న పత్రికలు రాసుకోవడానికి అత్యంత అనుకూలమైన రోజులు గా పండితులు నిర్ణయించారు. గృహప్రవేశాలు..శంకుస్థాపనకు మంచి సమయం..నూతన గృహప్రవేశాలు..కొత్తవ్యాపారాలు..నూతన కట్టడాలకు..శంకుస్థాపన నిర్వహించడానికి అత్యంత శ్రేష్టమైనదిగా భావిస్తారు.జూలై 15వ తేదీ నుంచి ఆషాడ మాసం..గురు మూఢలు మొదలై ఆగస్టు 15 తేదీ వరకు బ్రేక్ పడనుంది.తిరిగి శ్రావణమాసం వస్తే గా నీ.. మళ్లీ శుభకార్యాలు జరగవు.సమయం తక్కువగా ఉండడంతో అందరూ ఒకేసారి ప్రయత్నం చేయడంతో..మా ర్కెట్లో విపరీతమైన పోటీ ఏర్పడింది.పురోహితులు..ఫంక్షన్ హాల్ యజమానులు. డెకరేటర్లు..డప్పులు..బ్యాండ్ మే ళం..పెళ్లి చేసే పెద్దలకు ఒకే పెద్ద బడ్జెట్ సవాల్ ఎదురవుతుంది.అలాగే పెట్రోల్..డీజిల్ ధరలు పెరగడంతో రవాణా ఖర్చులు..వాహనాల కిరాయిలు భారీగా పెరిగాయి.గ్యాస్ ధరలు సాకుగా చూపిస్తూ..క్యాటరింగ్ నిర్వాహకులు ప్లే ట్ ధరలను పెంచేశారు.అత్యంత కీలకమైన పేద కుటుంబాలకు బంగారము..వెండి కొనుగోలు భారంగా మారింది. సంప్రదాయ ప్రకారం మంగళ సూత్రాలు.. గొలుసు.. కమ్మలు..గాజులు..కనీస అవసరాల కోసమే కొనాల్సి వస్తుంది. మండపం అద్దె..డెకరేషన్..విందు భోజనాలు అదనంగా ఖర్చవుతుంది.ఒక్క పెళ్లి చేయాలంటే 10 లక్షల రూపాయ లకు పైగా ఖర్చు అవుతుంది.ఏది ఏమైనా పెళ్లి అంటే..నూరేళ్ల పంట.ఇది జరిగి తీరాలి ప్రతి ఇంట.



## వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### మున్సిపాలిటీలో ఏలాంటి అక్రమాలు జరగలేదు

### పబ్లిసిటీ స్టంట్ ను ఆపండి

### మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

*వైరా టౌన్ జూన్ 23 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మున్సిపాలిటీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ తెలిపారు. బిల్లులన్నీ పూర్తి పారదర్శకంగా ఉన్నాయని స్పష్టం చేశారు. గడచిన నాలుగు నెలల్లో జరిగిన అభివృద్ధి ఏంటో ప్రజలందరికీ తెలుసునన్నారు. తన చాంబర్లో ఎవరిని కించపరిచే విధంగా మాట్లాడలేదని చిన్న విషయాన్ని గోరంత ను కొండ అంత లుగా చూపిస్తూ మాట్లాడుతున్నారని ప్రైవేట్ చాంబర్లో జరిగిన చిన్న సంఘటన అని ఆమె వివరణ ఇచ్చారు. వారికి ఎటువంటి అపోహలు అక్కరలేదని అవినీతి రహితంగా పరిపాలనందించటం ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా అభివృద్ధికి సహకరించాలని పబ్లిసిటీ స్టంట్ ను పక్కనపెట్టి సహకరించాలని ఆమె కోరారు. ఏ వార్డు పైన పక్షపాతం చూపించకుండా అభివృద్ధిలో ముందుంటామని కొన్ని పనులు ముందు కొన్ని పనులు తర్వాత ఆలస్యంగా జరిగే పరిస్థితులు కూడా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. మేము వచ్చిన 4 నేల ల కాలంలో వాటర్ లేక కొన్ని వార్డుల్లో ఇబ్బంది పడుతుంటే తగిన చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు. మేము చేసిన పన్నును ప్రజలు గమనిస్తున్నారని కౌన్సిల్ మీటింగులు 95 పాయింట్ ల లో ఏజెండా పెట్టారు అని అంటున్నారని. ఇవన్నీ కొన్ని చేసిన పనులకు ఎజెండా మాత్రమేనని ఆమె తెలిపారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహాయ సహకారాలతో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పార్టీలు కతీతంగా అభివృద్ధి పనులకు కలిసి రావాలని ప్రతిపక్ష కౌన్సిలర్లకు సూచించారు. అవినీతి సహించేదేలే దిని అందులో భాగంగా అవినీతికి తావు లేకుండా కొంతమంది ఉద్యోగంలో కూడా తొలగించామని చంద్రకళ పేర్కొన్నారు. అందరి సహకారంతో వైరా మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకొని క్లీన్ పట్టణంగా తీర్చిదిద్దాలనేదే మా ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉంద్రు వరలక్షి శ్రీ, ముళ్ళపాటి విజయలక్షి శ్రీ, బత్తుల సుమతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్ల గంగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, ఉంద్రు శ్యాంబాబు, వీరశెట్టి సీతారాములు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, ఉయ్యూరి రామకృష్ణ, తోటకూర శ్రీకాంత్, పువ్వాళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.



## సర్‌పై అప్రమత్తంగా ఉండాలి

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

*జూన్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సర్ పై బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ పరిధిలోని 7 డివిజన్ల పరిధిలోని బీఎల్ఏల సమావేశాన్ని మంగళవారం రోజున బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... జూన్ 25 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ మొదలుకాబోతోందని అన్నారు. సర్‌పై అప్రమత్తంగా ఉండాలని, నియోజకవర్గ పరిధిలోని డివిజన్ స్థాయిలోని బూత్‌ల వారీగా బీఎల్ఏలు అందరు వారివారి పోలింగ్ బూత్ పరిధిలో క్షేత్ర స్థాయిలో తిరగాలని సూచించారు. ఓటర్‌ను ప్రత్యక్షంగా కలుస్తూ... ఓటర్ మ్యాపింగ్ చేయించాలని తెలిపారు. సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉంటూ.. ఓటరు నమోదుకు, ఓటరు ఓటును కాపాడే బాధ్యతను తీసుకోవాలని అన్నారు. బీఎల్‌వోలతో కలిసి పని చేస్తూ... ప్రతీ ఓటరును కలవాలని సూచించారు. నా బూత్ నా బాధ్యత అన్న నినాదంతో పని చేయాలని తెలిపారు. పార్టీ కోసం నిబద్ధత పని చేసేవారికి తప్పకుండా అవకాశాలు వస్తామని భరోసానిచ్చారు. కష్టకాలంలో పార్టీకి కార్యకర్తలకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులకు సూచించారు. ప్రజా సమస్య పరిష్కారమే ఎజెండాగా పని చేయాలని అన్నారు. ప్రజలను ఇబ్బందిపెడుతున్న పాలక పక్షాన్ని ఎండగట్టేందుకు కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. కక్షపూరిత రాజకీయాలను సైతం ధైర్యం, న్యాయస్థానాల పరిధిలో ఎదుర్కొందామని అన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిస్తూ... పార్టీగా, నాయకులుగా ప్రజలకు అండగా ఉందామని తెలిపారురానున్న రోజుల్లో పార్టీ బలోపేతంలో భాగంగా సభ్యత్వ నమోదు చేపట్టనున్నారు. నిజాయితీగా, నిబద్ధతతో పార్టీ కోసం పని చేస్తున్నవారిని పార్టీ గుర్తించి పార్టీ పదవులు సైతం వస్తామని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని సంఖ్యగా కాకుండా బలమైన పార్టీ పునాది కోసం చేపడదామని పిలుపునిచ్చారు. పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవారిని తాను, పార్టీ కచ్చితంగా గుర్తుపెట్టుకుంటుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో కార్యకర్తలు, నాయకుల అభీష్టం మేరకే పార్టీ తాను నడుచుకుంటానని అన్నారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయండి:

### సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్

*వైరా టౌన్ జూన్ 23 (ప్రభాతవార్త)*

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం లచ్చుగూడెం గ్రామంలో ఈ నెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ తో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా)



చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైరా మండలం నుంచి భారీ సంఖ్యలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యేలా కృషి చేయాలని కోరారు. ప్రతి బూత్ పరిధిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి సీఎం సభను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, రాంపూడి రోశయ్య ,డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా ముస్లిం సోదరుల పీర్ల ఊరేగింపు కార్యక్రమం....

*తల్లాడ జూన్ 23 ప్రభాతవార్త*

..మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు



మంగళవారం తల్లాడ పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ముస్లిం సోదరుల పవిత్ర పండగ మొహరం పండుగలో భాగంగా ఏడో రోజు కావడంతో డప్పు వాయిద్యాలు, మేళ్ల తాళాల నడుమ పీర్లను చేత పట్టుకొని ముస్లిం సోదరులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణ వ్యాప

## తల్లాడ గిర్దావర్ గా వసీం అహ్మద్ బాధ్యతలు స్వీకరణ

*తల్లాడ జూన్ 23 ప్రభాతవార్త*



తల్లాడ గిర్దావర్గా సయ్యద్ వసీమ్ అహ్మద్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు మొన్నటి వరకు గిర్దావర్గా విధులు నిర్వహించిన కాజా మొయినుద్దీన్ డిప్యూటీ తాసిల్దార్ గా పదోన్నతి కల్పించగా కూసుమంచి డీటీగా బదిలీ అయ్యారు

## జిపి డిపి ద్వారా మౌలిక వసతులను తీర్చిదిద్దండి

*తల్లాడ జూన్ 23 ప్రభాతవార్త*

జి పి డి పి ద్వారా ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలకు కావాల్సిన మౌలిక వినియోగంపై శాస్త్రీయ పద్ధతిలో పనులు రూపొందించాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు విజ్ఞప్తి చేశారు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జిపిడిపి పై కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు